
తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 09 డిసెంబర్ 2024 | పేజీలు-15





# భూమంతర్!

## చేవెళ్ల మండల అధ్యక్షుడి భూబాగోతం



**20 కోట్ల భూమిని ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్**

అక్రమ రిజిస్ట్రేషన్ లో మండల అధ్యక్షుడి డ్రైవర్ బలి

తన అన్న కొడుకు పేరు మీద ఐదు ఎకరాలు రిజిస్ట్రేషన్

చేవెళ్ల మండలం అంతారం గ్రామ రెవెన్యూలో ఘటన

న్యాయం చేయాలని భూ యజమాని వేడుకోలు

**చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని భూబాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 20 కోట్ల విలువైన భూమిని ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నరని భూ బాధితులు చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. బాధితులు కిషోర్ చేవెళ్ల ఏసిపి కార్యాలయంలో మీడియా సమావేశం లో తమకు జరిగిన - మిగతా2లో



---

## ఘనంగా 300 మంది దళిత సామాజిక వర్గానికి చెందిన ముత్తైదువలకు సువాసినులకు పాదపూజ

బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన శ్రీ మానికేశ మహాసంస్థానము పీఠాధిపతి తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అయిన పరమ పూజ్య శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ ఆధ్వర్యంలో తాండూర్ తులసి గార్డెన్‌లో




## నల్ల వాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) ప్రాజెక్టులో ఆదివారం ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల నుండి నీటిని మండల పరిధిలోని 4 వేల ఎకరాలకు సాగు నీటిని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నల్లవాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి, ఎడమ కాలువలకు దాదాపు 4 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు.

# భూమంతర్!

-మొదటిపేజీ తరువాయి

అన్యాయాన్ని తెలిపారు. వివరాల్లోకి వెళితే.. డి.వి పున్నయ్య శర్మ అనే వ్యక్తి వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి నుంచి చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో సర్వే నెం. 172లో ఐదు ఎకరాల భూమిని (డాక్యుమెంట్ నె.183/06) సం. 2006.లో కొనుగోలు చేశారు. అనంతరం కొంత కాలం వారు ఆస్ట్రేలియాకు వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న వారు తెలివిగా ఆధార్ కార్డులో వారి పేరును డీ.వీ. పున్నయ్య శర్మ అలీయాస్ రామగళ్ల రాజుగా మార్చి డీ.వీ. పున్నయ్య శర్మను నేనే ఆ భూమి నాదే అని నమ్మించి ఐదు ఎకరాల భూమిని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి అన్న కుమారుడైన ఆలంపల్లి మహేందర్‌రెడ్డిపై సం.2019లో రిజిస్ట్రేషన్ (డా. నెం. 3850/19) చేయించుకున్నారు. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన పున్నయ్య శర్మ తన భూమిని చూద్దామని వెళితే మరో వ్యక్తులు కబ్జాలో ఉన్నట్లు, ఇదేంటని అడిగితే భూమి మాది ఈ భూమి మేము కొనుగోలు చేశామని తలతోక లేని సమాదానం చెబుతుంటే మోసం జరిగిందని గమనించి పున్నయ్య శర్మ పూర్తీ అధారాలతో చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదు దారుడు మీడియా సమావేశంలో వెల్లడించారు.







### మండల అధ్యక్షుడు వీరెంధర్ రెడ్డి హస్తం

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరెంధర్ రెడ్డి పూర్తి హస్తం ఇందులో ఉన్నట్లు బాదితులు నమ్ముతున్నారు. బాదితులు విషయం తెలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం వీరెంధర్ రెడ్డి బాధితులకు ఫోన్ చేసి, సంప్రదింపులు చేద్దామని వేడుకున్నట్లు కిషోర్ మీడియా ముందు వెల్లడించారు. అంతే కాకుండా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లతో ఫోన్ చేయించి కేసు పెట్టకండి ఏదైన ఉంటే మాట్లుకోండీ అంటున్నట్లు బాదితుడు కిషోర్ వివరించారు. అందువల్లనే రెండవ తేదీన ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏడో తేదీ వరకు కేసు ఫైల్ చేయకపోవడానికి ఇదే కారణంగా కనిపిస్తుంది.

అయితే చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి పేరు ఎందుకు వచ్చిందంటే అయన అన్న కుమారుడు మహేందర్ రెడ్డి పేరిట, తన డ్రైవర్ పేరిట భూమి రిజిస్ట్రేషన్ చేయడంతోనే ఆయన వివాదం లోకి లాగారు. కాగా, 2019 లో ఆ గ్రామ సర్పంచ్ గా ఉన్న సమయం లోనే ఇదీ జరిగిందనేది జగమెరిగిన సత్యం. తప్పు చేసిన వ్యక్తి కాకపోతే 2019 చేసిన రిజిస్ట్రేషన్ ను పూర్తి చేసిన ఆయన పోలీస్ లకు పిర్యాదు చేయడం తో రిజిస్ట్రేషన్ ను క్యాన్సల్ చేసి ఇస్తాన్నన్ని ఒప్పందం పత్రం రాసి ఇచ్చాడు.

పట్టించుకోని చేవెళ్ల పోలీసులు

పూర్తీ అధారలతో ఫిర్యాదు చేసినా చేవెళ్ల ఏసిపి కిషన్, సీఐ భూపాల్ శ్రీధర్ పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని బాధితుడు కిషోర్ వివరించారు. ఈనెల 2 వ తేదీన ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని, మీడియా ముఖంగా నాకు న్యాయం కావాలని తప్పు చేసిన వారికి చట్టపరమైన శిక్ష పడాలని వారు కోరుతున్నట్లు తెలిపారు. ఫిర్యాదులో ఉన్న ఫోన్ నెంబరిని వీరెంధర్‌రెడ్డికి ఇచ్చి ఫిర్యాదు దారుడితో సంప్రదింపులు జరుపుకోమన్నట్లు తెలుస్తోంది. పోలీసుల తీరు పేదలపట్ల, బాదితుల పట్ల ఉన్నట్లు కనిపించదు, సంపన్నుల పట్ల, పరపతి ఉన్న వారి వైపు ఉన్నట్లే కనిపిస్తూ ఉంటుంది.

పోలీసులను వివరణ కోరగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ మీడియా కు వెల్లడించారు.

## ప్రియాంక రూటే... సపరేట్...

**న్యూఢిల్లీ :** తొలిసారి పార్లమెంటు సభ్యులుగా పబాధ్యతలు చేపట్టిన వెంటనే తనదైన స్టయిల్‌లో రాజకీయం షురూ చేశారు ప్రియాంక గాంధీ. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిసి వయనాడు వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. సోదరుడు రాహుల్ గాంధీతో పోలిస్తే ఆమె రూటే సెపరేట్ అని నిరూపించుకుంటున్నారు. వయనాడు నుంచి ఎంపీగా గెలిచిన తరువాత ప్రియాంక గాంధీ రాజకీయాల్లో మరింత యాక్టివ్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ టార్చ్‌బేరర్‌గా ఆమె దూసుకెళ్తున్నారు. సోదరుడు రాహుల్‌గాంధీతో పోటీ పడి పార్టీ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారు. వాస్తవానికి వయనాడు నుంచి గెలిచినప్పటికి ప్రియాంక దృష్టంతా ఉత్తరప్రదేశ్ పైనే ఉంది.. ఎందుకంటే కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న ఉత్తరప్రదేశే కీలకమన్న విషయం అందరికి తెలుసిందే..! గత లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ పొత్తుతో కాంగ్రెస్ ఆరు సీట్లను గెల్చుకుంది. రాహుల్‌గాంధీ కూడా రాయ్‌బరేలి నుంచి భారీ మెజారిటీతో గెలుపొందారు. 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయాలన్న ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ముందుకెళ్తున్నారు. అయితే అదే సమయంలో తనను తొలిసారి లోక్‌సభకు పంపించిన వయనాడ్ ప్రజల తరపున లోక్‌సభలో గట్టిగా గళం విన్పిస్తున్నారు ప్రియాంక.. వరదలతో తల్లడిల్లిన వయనాడ్ ప్రజలను కేంద్రం ఆదుకోవాలని ప్రియాంక పదేపదే డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ నాలుగు నెలల క్రితం వయనాడ్‌లో పర్యటించినప్పుడు అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారని, కాని ఇప్పటివరకు ప్రజలకు కేంద్రం నుంచి సాయం అందలేదంటున్నారు

## ప్రొఫైల్ పిక్ మార్చిన బీఆర్ఎస్ పార్టీ... కానీ...!

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహం ఫొటోను ఇటీవల విడుదల చేశారు. ఆ విగ్రహం కాస్త భిన్నంగా ఉండడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ తన ప్రొఫైల్ పిక్ ను మార్చింది. తెలంగాణ తల్లి విగ్రహం బొమ్మను ప్రొఫైల్ పిక్ గా పెట్టుకుంది. అయితే, ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి బొమ్మకు, బీఆర్ఎస్ ప్రొఫైల్ పిక్ లోని తెలంగాణ తల్లి బొమ్మకు తేడా ఉంది. కాంగ్రెస్ బొమ్మలో విగ్రహానికి కిరీటం లేదు, బీఆర్ఎస్ బొమ్మలో తెలంగాణ తల్లికి కిరీటం ఉంది. అంతేకాదు, ముఖం కూడా మార్పు ఉంది.

## ఆ చార్జిషీట్‌ను రిప్రజెంటేషన్‌గా భావిస్తున్నాం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది పాలనను విమర్శిస్తూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చార్జిషీట్ విడుదల చేయడం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే తమను విమర్శిస్తున్నారని, ఇప్పుడు ఏడాది పూర్తి కాగానే చార్జిషీట్ అంటున్నారని మండిపడ్డారు. అయితే, ఈ చార్జిషీట్ ను విపక్షాలు తమకు ఇచ్చిన రిప్రజెంటేషన్ గా భావిస్తామని అన్నారు.

## ఓరుగల్లులో వణుకుతున్న జనం

### దోపిడీలు..హత్యలు... మానభంగాలు

**వరంగల్ :** వరంగల్.. ప్రశాంతతకు మారుపేరు. కానీ అది ఒకప్పుడు. ఇప్పుడు సీన్ మారింది. కారణాలు ఏమైనా క్రైమ్ రేట్ పెరిగిపోతోంది. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతో ఓరుగల్లు ప్రజలు వణికిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘటనలు జరగడంతో భయాందోళనకు గురవుతున్నారు. వరంగల్ నగర రూపురేఖలు మారిపోతున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం కావడంతో.. ప్రభుత్వం వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. భారీగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తోంది. ఈ నేపథ్యంలో.. వరుసగా జరుగుతున్న నేరాలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయి. గతంలో జరిగినా.. వాటిని పోలీసులు ఛేదించారు. కానీ.. ఇటీవల జరుగుతున్న నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. ఎవరు ఎందుకు హత్య చేస్తున్నారో.. ఎవరిని చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్నిసార్లు అసలు హతుడు ఎవరు.. నిందితుడు ఎవరనేది కనుక్కోవడం సవాల్‌గా మారింది.

### ఇటీవల జరిగిన హత్యలు..

ఈనెల 3న హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రాజమోహన్‌ను.. అత్యంత దారుణంగా చంపేశారు. తన కారులోనే తాళ్లతో కట్టేసి కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈనెల 3న కాజీపేటకు మాలకొండయ్య అనే 70 ఏళ్ల వృద్ధుడిపై కత్తితో దాడి జరిగింది. దుండగులు మాలకొండయ్య కొడుకుపైనా పెట్రోల్ ప్యాకెట్లను విసిరారు. ఇది పక్కగా ప్లాన్ ప్రకారం జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల పరకాల మండలంలోని కొకొండ గ్రామానికి చెందిన మేకల యుగంధర్(35)ను అత్యంత దారుణంగా గొడ్డళ్లతో నరికి చంపారు. చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలోని బానోతు శ్రీనివాస్ (40) బానోతు సుగుణ(35) దంపతులను ఓ యువకుడు దారుణందా నరికి చంపాడు. దీనికి ప్రేమ, పెళ్లి కారణం.

గత ఏడాది డిసెంబర్‌లో కాజీపేటలోని రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ(68)ను హత్య చేశారు. ఇంటికి సమీపంలో రోడ్డుపై ఆమె విగతజీవిగా పడి ఉంది. బ్యాంక్ చోరీ..రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. బ్యాంకులోని లాకర్ను తెరిచి రూ.19 కోట్ల విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఆధారాలు దొరక్కుండా సీసీ కెమెరాల హార్డిస్క్ కూడా ఎత్తుకెళ్లిపోయారు.

### అత్యాచారం..

హనుమకొండకు సమీపంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన సుమన్ అనే యువకుడు.. జులై 20న ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి చేసేందుకు ప్రయత్నించాడు. భయాందోళనకు గురైన బాలిక దుండగుడి చేతిని కొరికి తప్పించుకుంది. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కారణాలు ఏంటీ..

ఇటీవల జరిగిన, గతంలో జరిగిన హత్యలకు ప్రధానంగా మూడు కారణాలు ఉన్నట్టు పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ఎక్కువగా ఆర్థికపరమైన వివాదాలతోనే నేరాలు జరుగుతున్నాయని.. ఓ ఏసీపీ 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు'తో చెప్పారు. ఆ తర్వాత అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారాల కారణంగా క్రైమ్ జరుగుతున్నట్టు వివరించారు. వీటి కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు

## దొంగ మల్లన్న జాతరకు వేళాయెరా

**కరీంనగర్ :** దేవుడిని భక్తితో కొలుస్తాం... కోరిన కోరికలు తీర్చాలని ఆరాధిస్తాం. కానీ జగిత్యాల జిల్లాలో దేవున్ని దొంగ మల్లన్నగా భావిస్తూ పూజిస్తారు. షష్టి మల్లన్నగా కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా ఇలవేల్పుగా విరజిల్లుతున్న దొంగమల్లన్న జాతర ప్రారంభమైంది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగమల్లన్నగా.. షష్టి మల్లన్నగా పూజలు అందుకుంటున్నారు. ఏటా మార్గశిర మాసం శుద్ధపంచమితో మొదలుకొని షష్టిఏడు వారాలపాటు భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఉత్తరాన 62 కిలోమీటర్ల దూరంలో.. జగిత్యాల జిల్లాకు తూర్పున 12 కిలోమీటర్ల దూరంలో స్వామివారి ఆలయం ఉంది.

## పర్మిషన్ లేకుండా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలని విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలి




సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయని వారన్నారు వెంటనే స్థానిక విద్యాశాఖ అధికారులు పర్మిషన్లు లేకుంట నడుపుతున్న విద్యాసంస్థల్ని తనిఖీలు చేయాలని వారు కోరారు ఇలా విద్యాసంస్థలని పర్మిషన్లు లేకుంటే నడుపుతే అది రేపటి రోజున విద్యార్థులకి ఎంతోవరికి నష్టం అవుతుందని వారన్నారు ఆ విద్యార్థి ఆ స్కూల్ వదిలి ఇంకో స్కూల్ కి వెళ్లాలంటే అక్కడ గవర్నమెంట్ సర్టిఫికెట్ గల బోనం ఫైర్ మరియు టీసీ ఏ విధంగా ఇస్తారు ఆ పర్మిషన్ లేని స్కూల్లో విద్యార్థులకి అనివారు ప్రశ్నించారు ఇలా వివిధ వివిధ రకాలుగా విద్యార్థులకి ఎంతో నష్టమవుతుందని వారు తెలిపారు వెంటనే స్థానిక ఆఫీసర్లు తరిఖీలు చేసి పర్మిషన్ లేకుంట నడుస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్ని సీజ్ చేయాలని కోరారు.

## అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఆదివారం శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు స్థానిక అయ్యప్ప స్వాములు ఘన స్వాగతం పలికారు. సిద్దిపేట కోటిలింగాల సన్నిధానం నుంచి శబరిమలకు ఇరుముడితో బయలుదేరిన భారతీయ జనతా పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ జాలిగామ ఉపేందర్ రావు గురుస్వామి తో పాటు శబరిమలకు వెళ్తున్న మరికొంతమంది అయ్యప్ప స్వాములకు దుద్దెడలోని అయ్యప్ప మాలధారణ స్వాములు స్వాగతం పలికారు. కండువాలు కప్పి ఆశీర్వచనం తీసుకున్నారు... శబరిమల యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిలుముల వెంకటేశం, కనకరాజు అయ్యప్ప స్వాములు బొజ్జ జగదీశ్వర్, పెద్దంకుల నాగరాజు గౌడ్, శీలం రాజు, గున్నాల నాగరాజు గౌడ్, పెద్దంకుల నరేందర్ గౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి

మోమిన్ పెట్ డిసెంబర్ 8( ప్రజా జ్యోతి)

నూతనంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సతీష్ రెడ్డిని వారి నివాసంలో శాలువాతోసన్మానించి శుభాకాంక్షలు తెలియ చేసిన నూతన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ ఈ ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ఫలితం ఉంటుందని పార్టీ కోసం యువత కష్టపడాలని కాంగ్రెస్ పార్టీ కూడా యువతకు ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కృష్ణ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మానేయ అభి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**

**- జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి**

రాయపోల్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి



రాయపోల్ మండలంలో భూత్ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగ చేయాలనీ అలాగే కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజలకు ఇచ్చిన అబద్ధాల హామీలతో రైతులను, మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగులను మోసం చేసి ఈ రోజు విజయోత్సవ సభలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది అన్నారు బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటే అని ప్రజలను వంచించి అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలను విస్మరించి పరిపాలన చేయడం ప్రజలందరూ గమనిస్తున్నారు అన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు నెరవేర్చక పోవడంతో రైతులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారని ఆయన అన్నారు రైతు భరోసా రైతు రుణ మాఫీ తదితర పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయక పోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చిగు చెట్టు అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి భూ రెడ్డి గారి విభీషణ్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, సుకేందర్ రెడ్డి నామసాని స్వామి, కొండారి మహిపాల్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పై దాటవేత ధోరణిలో ప్రభుత్వం

**- తపస్ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్**

సిద్దిపేట ప్రజాజ్యోతి :




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ, వారి సమస్యలను పరిష్కరించకుండా దాటవేస్తూ కాలం గడుపుతుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి భాస్కర దేశ్ అన్నారు. శిశుమందిర్ లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ఉత్సవాలలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి వారిని, ఈ ఉత్సవాల్లో భాగం చేస్తే బాగుండేదని అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల లో ఉద్యోగ ఉపాధ్యాయులు భాగస్వాములు కాదా అని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం ఉన్న ఉద్యోగుల సమస్యల పట్ల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని అన్నారు. జీవో 317 సమస్య పట్ల పాత జీవోలనే ఇచ్చి వారిని నిరాశపర్చారన్నారు. దీనిపై మంత్రివర్గ ఉప సంఘాన్ని వేస్తే అది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వారి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపలేక పోయిందనీ అన్నారు. అలాంటి సందర్భంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మరొక కమిటీని వేసి లాభం ఏంటని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇంకా ఆర్థిక లోటు పేరుతో ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యాన్ని ఇవ్వకపోవడం పిఆర్సి అమలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పై చూపెడుతున్న అలసత్వాని కి వ్యతిరేకం గా ఈ నెల 17న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ కార్య క్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియ జేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి రాష్ట్ర బాధ్యులు తిరుపతి జనార్ధన్, శ్రీనాకర్ రెడ్డి, నర్సిరెడ్డి మహేందర్ రెడ్డి, శివ జిల్లా బాధ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రపంచ వికలాంగుల వారోత్సవాలు..

**-కోహెడ వెన్నెల వికలాంగుల సంక్షేమ సంఘం**

కోహెడ డిసెంబర్.08 (ప్రజా జ్యోతి)



ప్రపంచ వికలాంగుల వారోత్సవాల్లో భాగంగా.. కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో.. సిద్దిపేట జిల్లా దివ్యంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్యాల సంపత్ ఆధ్వర్యంలో.. మండల వికలాంగులు వారోత్సవాలు జరుపుకొన్నారు. శ్రీరాములపల్లి దివ్యాంగుడు చిట్యాల రవి మరణించినందున, ఆత్మ శాంతికి సంతాపం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలాగే, దివ్యాంగులకు కూడా ఉచిత బస్ ప్రయాణం కల్పించాలి, అలాగే బస్సుల్లో బస్సుల్లో వికలాంగులకు రెండు ప్రత్యేక సీట్లు కేటాయించాలి. జిల్లా వ్యాప్తంగా.. అర్హత లేని నకిలీ వికలాంగులను తొలగించి, వికలాంగులకు న్యాయం చేయాలి. మండల కేంద్రంలోనీ, వెన్నెల వికలాంగుల మండల సమైక్య భవన నిర్మాణం... నిధులు లేక, మధ్యంతరంలో ఆగిపోయింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి, మండల వికలాంగులకు అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో.. వికలాంగులు, మహిళా నాయకురాలు రాధిక, కార్యదర్శి దుంబాల వేణు గోపాల్, ప్రచార కార్యదర్శి కంది రాజిరెడ్డి, శనిగరం అధ్యక్షులు దొమ్మట కృష్ణారెడ్డి, వింజపల్లి అధ్యక్షులు పాము ప్రభాకర్, తంగళ్ళపల్లి ప్రధాన కార్యదర్శి రేవోజు రాజ బ్రహ్మాచారి, కూరెళ్ల చిట్యాల శ్రీకాంత్ (జర్నలిస్ట్), బస్వాపూర్ తాడెం. లింగము (జర్నలిస్ట్) కోహెడ గాలిపల్లి లింగం, ధర్మసాగర్ పల్లి బండ రాజు, పోరెడ్డిపల్లి అప్పిస కనకయ్య, మండల నాయకులు వేల్పుల వెంకటస్వామి, చిట్యాల రాజ మల్లయ్య, బైరి సుధాకర్, ముంజ శ్రీకాంత్, ప్రకాష్, జెకె కట్ల అంజి బాబు తదితరులున్నారు.

# బూత్ స్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

**-రానున్న స్థానిక ఎన్నికల్లో జెండా ఎగురవేయాలి**

**రాయపోల్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి:**




గ్రామాల్లో బూతు స్థాయి నుండి బిజెపి పార్టీని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెండా ఎగురవేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి. రాయపోల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రాజు గౌడ్. ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మంకిడి స్వామి. మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నీల స్వామి. నీల చంద్రం బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో బిజెపి బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేసి పథకాలు అర్హులకు అదే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఎంతో ఉందన్నారు. గతంలో ఎప్పుడు ఈ విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించడంలో మోడీ ప్రభుత్వం విజయం సాధించిందని వారు గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. గతంలో పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదని. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి చేయలేదని. సంవత్సరం గడిచిన హామీలు అమలు కావడం లేకపోయినప్పటికీ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించే ఘనత బిజెపి కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి మండల బిజెపి అధ్యక్షులు నాంసాని స్వామి. కొండారి మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 300 మంది దళిత సామాజిక వర్గానికి చెందిన ముత్తైదువలకు సువాసినులకు పాదపూజ

**-తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ**

**బషీరాబాద్ డిసెంబర్ 08ప్రజా జ్యోతి**




బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన శ్రీ మానికేశ మహాసంస్థానము పీఠాధిపతి తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అయిన పరమ పూజ్య శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ ఆధ్వర్యంలో తాండూర్ తులసి గార్డెన్ లో ఆదివారం రోజు సమానత్వమే -సనాతన ధర్మం దళిత సామాజిక వర్గానికి చెందిన 300 మంది మహిళలకు వస్త్రాలు ముత్తైదువులకు సువాసినూలకు ఘనంగా పాదపూజ చేయడం జరిగింది. ఈ సందర్భంలో శంకర్ స్వామీజీ మాట్లాడుతూ ముఖ్యంగా స్త్రీలను దేవత స్వరూపాలుగా గౌరవించాలని మన సనాత ఋషులందరూ స్పష్టంగా పేర్కొన్నారు అన్నారు. ఆధునిక కాలంలో మహాత్మా బసవేశ్వరులు వీరబ్రహ్మేంద్ర స్వామి కూడా అసమానతలు తొలగించడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు 300మంది దళిత మహిళలకు పాద పూజ, వస్త్రాలు, పంపిణీ చేయడంతో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సనాత ధర్మంలో కులభేద లేకుండా, జాతిభేదాలకు తావు లేదని సర్వ సమానత్వమే సనాత ధర్మం అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్ బాగయ్య, శ్రీమన్ దేవ్ జి రావత్ , పరమాత్మ నందగిరి స్వామీజీ, ఇతర స్వామీజీలు , భక్తులు సంఘపరివార కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు సాధనలో యూవత ముందుండాలి

**పరిగి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):**




పరిగి నియోజకవర్గం ఖుదావన్ పూర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ తో కలిసి విగ్రహవిష్కరణ చేశారు. ఇందులో భాగంగా పరిగి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి బైక్ ర్యాలీతో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, బీఎంపీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించి ఖుదావన్ పూర్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే, సాహు, అంబేద్కర్ సేవాలాల్ మహనీయుల ఆశయాలు సాధన లో యూవత ముందు ఉండాలని అన్నారు. అంబేద్కర్ దేశం లోని మూలనివాసి బహుజన ప్రజలకు అన్ని హక్కులు అధికారాలు భారత రాజ్యాంగం ద్వారా ఇచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్,జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, హన్మతు ముదిరాజ్, బీసీ సంగం అధ్యక్షులు లాల్ క్రిష్ణ ప్రసాద్ గణేష్ నాయక్, ప్రజాసంఘ నాయకులు, ఖుదావన్ పూర్ గ్రామ పెద్దలు, యూవకులు మేధావులు, ఉపాధ్యాయులు రాజన్న, ఆనంద్, వినోద్,గట్టు పల్లి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చిన తుమ్మల కనకయ్య



**మార్కూక్ డిసెంబర్ 08(ప్రజాజ్యోతి)**

మర్కుక్ మండలం శివార్ వెంకటాపురం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో బాధపడుతున్నందున బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య తన సొంత నిధులతో బోర్ వేసి మోటర్ ఇప్పించి అండగా నిలిచారు. అనంతరం తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు కొన్ని రోజుల క్రితం నీటి సమస్య ను తమ దృష్టికి తీసుకొచ్చారని గత వారంలో కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం బోరు వేయించడం జరిగిందని అన్నారు. వేయించిన బోర్ లో ఆదివారం రోజున మోటర్ దించడం జరిగిందని అన్నారు. గ్రామస్తులకు ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటామని గ్రామా అభివృద్ధికి తమ వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అడిగిన వెంటనే కాలనీ వాసుల బాధ విని నీటి కష్టాలు తీర్చిన తుమ్మల కనకయ్యకు కాలనీ వాసులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పుట్ట కిష్టయ్య, ఇస్తారి, భాస్కర్, మల్లేశం, సత్యయ్య, ప్రవీణ్,అశోక్, యాదగిరి,బాలయ్య,రాజు, ఇస్తారి, కర్ణాకర్, కిష్టయ్య, వెంకటయ్య, చంద్రకళ, కనకవ్వ, లక్ష్మి, శ్యామల, కాలనీ వాసులు మహిళలు తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీకి సన్మానం



**నంగునూర్ ప్రజాజ్యోతి :**

కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికల్లో సిద్దిపేట యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా ఎన్నికైన సాదుల పవన్ కుమార్ ను మండలంలోని పాలమాకుల గ్రామంలో మండల వైస్ ప్రెసిడెంట్ రంగు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమనికి లో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ నాయకులు రాజ్ బహదూర్ రెడ్డి .మండల యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయి శ్యామ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ బహుదూర్ రెడ్డి మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, రాజకీయాల్లో క్రియాశీలంగా వ్యవహరించాలని అన్నారు.అనంతరం రంగు అశోక్ గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిప్పని రాజేష్, కరుణాకర్ రెడ్డి, సంద బోయిన తిరుపతి, శ్యామ్ రెడ్డి, బసవరాజు శ్రీనివాస్, రాంపూర్ శ్రీనివాస్ గౌడ్, సతీష్ , సంపత్ రెడ్డి, కటం కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, గుండె రాజు, సందబోయిన రవి, మల్లేశం నాయక్, వర్దోల్ శ్రీనివాస్, గికురురాజు, కలి, ముక్కెర నరేష్ పాలమాకుల గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ సందబోయిన కృష్ణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో తెలంగాణ దళిత పరిరక్షణ సమితి నూతన కమిటీ ఎన్నిక

**-వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బేట శ్రీనివాస్**

సిద్దిపేట ప్రజాజ్యోతి :



తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీని రద్దు చేస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దళిత పరిరక్షణ సమితి స్థాపించి రోజుల్లో దళితుల రక్షణకై అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు వస్తున్న కమిటీని అలాగే కొనసాగిస్తూ కొన్ని అనివార్య కారణాలవల్ల ఏదైతే మునుపటి కమిటీని రద్దు చేస్తూ త్వరలోనే నూతన కమిటీని ఎన్నుకుంటామన్నారు. కమిటీలో పనిచేస్తున్న వారికి సహకరిస్తున్న కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన మైనార్టీ గురుకుల విద్యార్థి




దుబ్బాక (ప్రజాజ్యోతి) ప్రజాజ్యోతి:

అండర్ 19 వాలి బాల్ ఉమ్మడి మెదక్ జిల్లా సెలక్షన్స్ కం టోర్నమెంట్ సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ గర్ల్స్ హబ్ లో గత నెల నవంబర్ మొదటి వారంలో నిర్వహించారు ,ఇందులో దుబ్బాక మైనారిటీ కాలేజ్ మూడవ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి చందు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక అయ్యాడు.ఇందులో మెదక్ ,సంగారెడ్డి ,సిద్దిపేట జిల్లాల వారి నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.డిసెంబర్ 10వ తేదీ నుండి మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలు పాల్గొంటాడు .పాఠశాల ప్రిన్సిపాల్ విమలారెడ్డి , అకాడమిక్ కోఆర్డినేటర్ మెహరాజ్ ,వార్డెన్ హమీద్,తో పాటు అధ్యాపక ,అధ్యాపకేతర బృందం ,తోటి విద్యార్థులు అభినందించారు.

## అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి

**-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

పరిగి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):




పరిగి మండలం ఖుదా వంద్పూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కుదాన్పూర్ ఉపాధ్యాయులు నర్సింలు, ఎండి ఉస్మాన్అలీ, బుచ్చన్న, జాఫర్ పల్లి వెంకటయ్య, రామన్న, సాలెటి వెంకటే, శ్రావణ్, అనంత విద్యాసాగర్, ఎం.వి.ఎఫ్ రాములు, రాములు, బాల్ రాజ్ భీమయ్య, రాజన్న, నర్సింలు, సత్తయ్య, కృష్ణయ్య గ్రామ యువకులు పాల్గొన్నారు.

# సత్యసాయి మందిరంలో బాల వికాస్ సదస్సు

అందోలు, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):



అందోలు మండలం జోగిపేట పట్టణంలో ఆదివారం బాల వికాస్ సదస్సు నిర్వహించారు. బాలలను చిన్ననాటి నుండి ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించాలనే సంకల్పంతో పట్టణంలోని సత్యసాయి మందిరంలో ప్రతీ ఆదివారం బాలల ఆధ్యాత్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాడ్రన్ చదువులతో పాటు ఆధ్యాత్మికత ఎంతో ముఖ్యమైన అంశమని అన్నారు. ఆధ్యాత్మిక అలవడిన పిల్లలు క్రమశిక్షణతో మెదులుతారని, తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తారని అన్నారు. లౌకిక బావాలతో బాలలు భవిష్యత్తులో సమాజహితులు కాజాలరని సమాజంలో జరుగుతున్న దుర్ఘటనలే ఇందుకు నిదర్శనమని అన్నారు. కుటుంబ విలువలు పెంపొందించటం, సమసమాజ స్తాపనలో ఆధ్యాత్మికత కీలక పాత్ర పోషిస్తుందని అందువల్ల ప్రతీ ఒక్కరు తమ పిల్లకు మంచి విద్యతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవరచటం బాధ్యతగా బావించాలని కోరారు. సెలవుల్లో పిల్లలతో కలిసి తల్లిదండ్రులు తమకు నచ్చిన దైవమందిరాలను దర్శించాలని, తద్వారా పిల్లల్లో దైవాసక్తిని పెంపొందించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07



ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలలో సన్న రకం వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు ఇస్తానని చెప్పిన మాటకు కట్టుబడి,ఈ వర్షాకాలం రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు అదనంగా 500 రూపాయల చొప్పున అందిస్తున్న ప్రజా ప్రభుత్వం,కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని శివ్వంపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవిన్ గుప్తా అన్నారు,శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ కి కృతజ్ఞతలు తెలిపారు,పంట పండించిన రైతులకు ప్రోత్సాహం అందించాలని ఉద్దేశం తో ఎవరు కష్టపడి పంట పండిస్తారో వారిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో వారికి అదనంగా అందిస్తున్న సన్న వడ్లకు బోనస్ పథకం ద్వారా ఎంతో మంది తమ ఖాతాలలో జమ అవుతున్న డబ్బులను చూసి రైతులు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఏ ప్రభుత్వం కూడా ఇలా కష్టపడి పంట పండించిన రైతులకు ప్రోత్సాహం అందించలేదు అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కొండలకి,గుట్టలకి,పంట పండించని వారికి డబ్బులు ఇస్తే ఇప్పటి ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని వారు అన్నారు,వడ్లు కాంటా పెట్టిన 24 గంటలలో డబ్బులు జమ అవుతున్నవి.ఇలా ఏ ప్రభుత్వము ఎప్పుడు అందించలేదు.అలాగే గత ప్రభుత్వ మాదిరిగా ప్రతి గింజను కొంటామని చెప్పి మధ్యలో కొనుగోలు ఆపేసి రైతులు రోడ్డు మీద పడేసినట్లుగా ఈ మా ప్రభుత్వములో ఎక్కడ కూడా రైతులు రోడ్డెక్కిన దాఖలాలు లేవు,రైతుల పండించిన ప్రతి గింజను కొనేవరకు కొనుగోళ్లు ఆపకుండా రైతులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్న ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతుల పక్షాన,పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు.

# వట్పల్లి మండలానికి 108 వాహనం మంజూరు

అందోలు, డిసెంబరు08 (ప్రజాజ్యోతి):



అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలానికి 108 వాహనం మంజూరైంది. వట్పల్లి మండలానికి అంబులెన్స్ సౌకర్యం ఆదివారం నుండి అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర కు మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట ఇచ్చిన విధంగా నేడు అంబులెన్స్ సదుపాయం మన మండలానికి అందిందని అన్నారు. మంత్రి చొరవతోనే 50 పడకల ఆసుపత్రి కూడా మండలానికి మంజూరైన విషయాన్ని గుర్తు చేసారు నాయకులు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించుటకు మంత్రి చేస్తున్న కృషి పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మంత్రి దామోదర ఆధ్వర్యంలో మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అత్యవసర పరిస్తితు ల్లో వైద్య సేవల మేరకు అంబులెన్స్ సేవలు మండల ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత విజేత టీమ్ ఫియార్లెస్ ఫైటర్స్

**-రన్నర్ టీమ్ సూర్యోదయ**

మెదక్ (ప్రజాజ్యోతి )




మెదక్ పట్టణం నవాపేట వీధిలో నవాబ్ పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ సిజన్ 3 నిర్వహించారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో 8 జట్లు తలపడగా విన్నర్ టీమ్ ఫియార్లెస్ ఫైటర్స్, రన్నర్ టీమ్ గా సూర్యోదయ నిలిచాయి, విజేతలకు మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ బహుమతులను, నగదు అందజేశారు.

# శివ్వంపేట మండల కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలిరావాలి

**-కార్యకర్తలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా**

సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గంలో ఆవుల రాజి రెడ్డి క్యాంప్ ఆఫీస్ నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు నిర్వహించే భారీ ర్యాలీలో శివ్వంపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు భారీగా తరలి రావాలి అని పిలుపునిచ్చిన మండల పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నాడు తెలంగాణ ప్రదాత,అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు అయిన సోనియాగాంధీ జన్మదినం మరియు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన ప్రజా పాలన ముగింపు దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటలకు నర్సాపూర్ ఏఆర్ఆర్ క్యాంపు కార్యాలయము నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు, ఇట్టి కార్యక్రమానికి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు రావాలి సిందిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ పిలుపునివ్వడం జరిగింది అని కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనవలసిందిగా వారు కోరారు,



# నల్ల వాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్ డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) ప్రాజెక్టులో ఆదివారం ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల నుండి నీటిని మండల పరిధిలోని 4 వేల ఎకరాలకు సాగు నీటిని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నల్లవాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి, ఎడమ కాలువలకు దాదాపు 4 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. అలాగే నల్లవాగు ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ ఎకరాలకు నీరు అందించే విధంగా నేను మరియు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నల్లవాగు ప్రాజెక్టు మత్స్య అభివృద్ధి, సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీ పై చేప పిల్లలను గత కొన్ని రోజుల క్రితమే విడుదల చేశామన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు నల్లవాగు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు, కేవలం వారి సొంత లాభం కోసమే వారి పంటల కోసమే నీటిని విడుదల చేసేవారు పేద ప్రజల కోసం ఏ మాత్రం పట్టించుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కద్పల్ మాజీ



ఎమ్మెల్యే యాదవ్ రెడ్డి, గుండు నరేందర్, గుండు మోహన్, బండారి సాయిలు, శ్యామ్ ముదిరాజ్, జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మల్డొడ్డి తుకారం, వీరచారి, లక్ష్మయ్య, జైరాజ్, మోహన్ రెడ్డి, రాజేందర్ పాటిల్, ఈగ మోగులయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్, మదు, నర్సా గౌడ్, గైనీ హనుమంతు, భూమ్ గోండా, రమేష్, నారాయణ, దేవాదాస్, పండరి, కృష్ణ, తేజ రావు, మాసన్ పల్లి కృష్ణ, హన్మ%శీ%డ్లు కురుమ, రామ కిషన్, ఇరిగేషన్ డిఈఈ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కారు తలపై నుంచి వెళ్లడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి

**అందోలు, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రక్కల నిద్రిస్తున్న గొర్రెల కాపరి రామతీర్థం నాగరాజు(22) అనే వ్యక్తి తలపై నుంచి కారు వెళ్లడంతో తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి అందోల్ మండలం కిచ్చన్న పల్లి, కుసంగి రోడ్డు మార్గమధ్యంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు జోగిపేట ఎస్సై పాండు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. గన్ పూర్ మండలానికి చెందిన రామతీర్థం నాగరాజు గొర్రెలు మేపుకుంటూ రాత్రి రోడ్డు ప్రక్కన నిద్రిస్తున్న సమయంలో అందోల్ మండలం రాంసాన్ పల్లి గ్రామానికి చెందిన వరద పాటి శ్రీకాంత్ అనే వ్యక్తి నిర్లక్ష్యంగా షిఫ్ట్ డిజైర్ కారును అతివేగంగా నడపడంతో గొర్రెల కాపరి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి తండ్రి బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**– కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ**

**సిర్గాపూర్ డిసెంబర్ 08(ప్రజాజోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం సిర్గాపూర్ మండల పరిధలోని పలు గ్రామలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మొత్తం చెక్కులు 41, సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు మొత్తం 35 లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు. గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా మా ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేరె విధంగా మా ప్రభుత్వం కృషి



చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి మా ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కద్పల్ మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, కృష్ణ, తేజ రావు, జామిల్, జైరాజ్, జ్ఞానేశ్వర్ పాటిల్, మధుసూదన్, భూమ్ గోండ, రమేష్, దేవదస్, మోహన్ రెడ్డి, శ్యామ్ ముదిరాజ్, విఠల్, నరేందర్, జంగం రాములు, వీర చరి, లక్ష్మయ్య, కృష్ణ మూర్తి, యేషప్పా, ప్రజా రావు, మాణిక్, సల్మాన్, మరియు నాయకులు, తదితర మండల – గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# వృధాగా పారుతున్న మిషన్ భగీరథ నీరు

**బొంరాస్ పేట్ డిసెంబర్ 8:**

బొంరాస్ పేట్ మండల పరిధిలోని బోడబండ తండా (మేడిచెట్టు తాండ గ్రామపంచాయతీ) వెళ్లేదారిలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు అంత వృధాగా పారుతుంది. ఈ స్థలం జన నివాసయోగ్యనికి దగ్గర్లో ఉండడం గమనార్హం. చిన్నపిల్లల ప్రాంగణానికి హాని కలిగే ప్రమాదం పొంచి ఉంది కాబట్టి అధికారులు స్పందించి, మరమ్మతులు నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# మంత్రి దామోదర్‌ను కలిసిన జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు మాణయ్య



**అందోలు, డిసెంబర్08 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహను ఆదివారం సంగారెడ్డిలోని స్వగృహంలో జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు ఆకుల మాణయ్య కలిసారు. ఈనెల 11వ తేదిన సంగారెడ్డిలోని ఎల్ఎన్ ఫంక్షన్ హాలులో జరిగే తన కుమారుడు రోహిత్, మనీషల వివాహానికి హజరు కావాలని కోరుతూ పెళ్లి పత్రికలను అందజేశారు. తప్పకుండా వివాహం, విందుకు హజరవుతానని మంత్రి తెలిపారు. మంత్రిని శాలువాతో సత్కరించి స్వీటు తినిపించారు. జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఎ.చిట్టిబాబు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. డిఎస్‌పి సత్తయ్య గౌడ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డిలకు కూడా పెళ్లి పత్రికలను అందజేశారు.ం

# అందోల్ మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షులుగా ప్రవీణ్ ముదిరాజ్

**అందోలు, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):**

అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రవీణ్ ముదిరాజ్ మరోమారు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రవీణ్ ముదిరాజ్ అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రాజ కీయ దురం ధరుడు, అందోల్ అభివృద్ది ప్రదాత, మా గురుతుల్యులు, వైద్యారోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో మరో మారు యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాద్యతలు నిర్వహించే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు. యువకులను ప్రోత్సహిస్తున్న మా అభిమాన నాయకుడి అడుగుజాడల్లో నడుస్తూ అందరి మన్ననలు అందుకునే విధంగా పనిచేస్తామని అన్నారు.



## మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

**– టిడిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్**





**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )**

నీయోజకవర్గం ఝరాసంగం మండల్ కుప్పా నగర్ గ్రామంలో మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ ఇది దేవుని స్థలము మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవునితో ప్రార్థించాలని మసీద్ గురువును కోరారు. రహీముద్దీన్ నూతనంగా మస్జిద్ నిర్మించిన సందర్భంగా వారికి అభినందిస్తూ శాలువా పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ముస్లిం మత పెద్దలు మాజీ సర్పంచ్ ముల్తాని ఖేజార్ ఖాన్ మొహమ్మద్ ఎక్బాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దత్త జయంతి ఉత్సవాలకు శ్రీకారం



**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్)**

ఝరాసంగం మండల కేంద్రంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఈనెల 15న శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆదివారం ఆలయంలో శిఖర పూజ నిర్వహించారు. గ్రామస్తులు, మహిళా భక్తులు హనుమాన్ దేవాలయం నుంచి నిండు కలశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని శిఖరాలకు అభిషేకం, పూజలు నిర్వహించారు. జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వారికి ఆశ్రమ పీఠాధి పతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరా నందగిరి పూలమాల శాలలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా ఈనెల 13, 14, 15వ తేదీలలో చండి, దత్త యజ్ఞం కు ఆశ్రమ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దత్త జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆశ్రమ పీఠాధిపతులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07**

శివ్వంపేట మండల కేంద్రంలోని రాములవారి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామిలకు ఇబ్బంది కలగకుండా బాత్రూల నిర్మాణానికి, పైకప్పు రేకుల కోసం మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధులనుండి 75000 వేల రూపాయలు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగల లక్ష్మీ నరసయ్య, వంజరి కొండల్, పంబాల సంతోష్, పిఎన్జి యువసేన సభ్యులు అయ్యప్ప స్వామిలు, తదితరులు ఉన్నారు,

## 12 మంది జూదరుల అరెస్ట్ కురవగడ్డ రెస్ట్ రూమ్ పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు




- 12:30 లక్షలు నగదు స్వాధీనం
- వన దుర్గమ్మ సన్నిధిలో క్యాసినో తరహాలో ఆట
- యజమాని పై కేసు నమోదు పరారీలో ఇద్దరు
- డీఎస్పీ ప్రసన్నకుమార్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి

**కొల్చారం. డిసెంబర్ 8 : (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ సమీపంలో మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ రెవెన్యూ శివారులో అడ్డగోలుగా వెలసిన రెస్టు రూమ్ లలో క్యాసినో తరహాలో పెద్ద ఎత్తున క్రైన్స్ పెట్టి లక్షలలో జూదం ఆట ఆడుతున్న యువకులు శనివారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు కురువ గడ్డలో గల రెస్ట్ రూములలో సోదాలు నిర్వహించగా వనదుర్గ రెస్ట్ హౌామ్ లో 12 మంది జూదం ఆడుతున్న వ్యక్తులు పట్టుబడ్డట్లు మెదక్ రూరల్ సి ఐ రాజశేఖర్ రెడ్డి తో కలిసి మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సంఘటనలో సుమారు రూ.12:50 లక్షల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్, మంచిర్యాల, మెదక్ పట్టణాలకు చెందిన కొంత మంది వ్యక్తులు గతకొన్ని రోజులుగా కురువగడ్డ ప్రాంతంలోని గెస్ట్ హౌస్లను అద్దెకు తీసుకొని జూదరులతో వివిధ రకాల జూదంతో పాటు బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.




ఒక వ్యక్తి తన వ్యవసాయ భూమిని అమ్ముకొని వచ్చి జూదం ఆడుతున్నట్లు అతని కుటుంబ సభ్యులు హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హైదరాబాద్, మెదక్ పోలీసులు కురుగడ్డ ప్రాంతంలోని గెస్ట్ హౌస్ పై నిఘావేసి, దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నట్టు డి.ఎస్.పి తెలిపారు . ఇందుకు సంబంధించిన కార్లను జప్తు చేశారు.శ్రీ వనదుర్గ రెస్ట్ హౌామ్ లో జూదం ఆడుతు పట్టుబడిన 11 మంది నుండి 12 లక్షల రూపాయల క్యా సి నో కాయిన్స్, 49వేల ఒక వంద 90 రూపాయల నగదు, 10 మొబైల్ ఫోన్లు, 8 పేకాట సెట్స్, ఒకటి స్వైపింగ్ మిషన్, రెండు కార్పెట్స్ లభ్యమైనట్లు ఆయన వెల్లడించారు. పేకాట ప్రధాన నిర్వాహకులుగా వెంకట్ రెడ్డి, మరియు సంతోష్ సింగ్ గా గుర్తించినట్లు ఆయన తెలిపారు జూదం ఆడుతూ పట్టుబడిన 11 మంది వ్యక్తులు నూకవరపు హరిబాబు, జగద్గిరిగుట్ట, మన్నె శ్రీనివాస్ వనస్థలిపురం, మంతెన వాసు తాళ్లపల్లి, మల్లయ్య బెల్లంపల్లి, కే సంతోష్ మంచిర్యాల, మాచారెడ్డి నారాయణరెడ్డి నరసన్నపేట, కావాలి శివకుమార్ షాపూర్ నగర్, పొదిళ్ల ఆంజనేయులు నర్సాపూర్, రేపూరి శ్రీనివాస్ హయత్ నగర్, గుర్రాల అశోక్ గోదావరిఖని, రొయ్యపల్లి గోపాల్ రాళ్లకత్వ, వీరిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. ఇద్దరు పరారీలో ఉన్నట్లు వివరించారు.అమ్మవారి సన్నిధిలో ఏర్పాటు చేసిన రెస్టు రూమ్ లలో ఇలాంటి సంఘటనలు జరిగితే రెస్ట్ రూమ్లను సీజ్ చేయడంతో పాటు యజమానులపై కేసులు నమోదు చేస్తామని డిఎస్పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు.ఆయన వెంట మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్సై మహమ్మద్ గౌస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం బార్ కౌన్సిల్ లో అడ్వకేట్ గా నమోదు చేసుకున్న

**– మాలిపాటిల్ రజిని ప్రియ తాజా మాజీ ఎంపీటీసీ**

**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )**

గతంలో ఝరాసంగం ఎంపీటీసీగా ఎన్నుకోబడిన మలపాటిల్ రజనిప్రియ బీదర్ లోని ఆర్వి బిడప్ లా కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. తాను ఎన్నో ఒడిదురుకులు ఎదుర్కొని ఈ ఉన్నత శిఖరాన్ని చేరుకున్నారని తెలిపారు. మున్ముందు సమాజంలో యువతి యువకులు అందరూ ఉన్నతమైన చదువులు చదివి అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలిపారు. ఇందుకు తన వంతుగా ఇలాంటి సమాచారం అయినా ఇవ్వడానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని చట్టం పట్ల ప్రజలు అందరికీ అవగాహన కలగాలని తన వంతు సహాయం ఎల్లవేళలా చేస్తానని తెలిపారు. అదేవిధంగా తాను ఎంపీటీసీగా ఉన్నప్పుడు కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అందరితో కలిసి చేయడం ఆనందాన్ని ఇచ్చిందని అదే రీతిలో మున్ముందు అడ్వకేట్ వృత్తిలో కూడా తన దైన ముద్ర వేసుకుంటానని సంగమేశ్వరుని దీవెనలతో ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని తెలిపారు.




## పాత రోజులు గుర్తు చేసుకున్న స్నేహితులు ప్రొపెసర్ నాగేశ్వరావు, నాగేష్ షేట్కార్

**నారాయణఖేడ్ :**

మున్సిపల్ పట్టణంలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహం లో ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, ప్రొపెసర్ నాగేశ్వరావు ఇద్దరు ఒకే పాఠశాల చదువుకోవడం తో ఆదివారం మహా సభల సందర్భంగా నారాయణాఖేడ్ కు వచ్చిన ప్రొపెసర్ నాగేశ్వరావు స్నేహితుడు ఇంటికి వచ్చిన సందర్భంగా పాత రోజులు గుర్తు చేసుకోవడం జరిగింది. వారితో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ తదితరులు కలరు.



# డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులకు సన్మానించిన శాసనసభ్యులు డాక్టర్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:**

మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది నెలల క్రితం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులను సన్మానించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా డీఎస్సీ ఫలితాలు విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులే ఎక్కువమంది ఉన్నారు అలాగే ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గొప్పది అని వారు అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరి కూడా ఉద్యోగ అవకాశం కల్పించలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే 50వెయిలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని వారు అన్నారు. అలాగే నారాయణఖేడ్ గ్రంథాలయంలో అనేకమంది విద్యార్థులు చదివి ఉద్యోగం సాధించారు అనంతరం గ్రంథాలయంలో



చదివి జాబ్ పొందిన విద్యార్థులు గ్రంథాలయంలో ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది. నాకు ఈ రోజు చాలా ఆనందమైన రోజు అని మా ప్రాంతం నుండి డీఎస్సీలో అనేక ఉద్యోగుల ఉద్యోగాలు రావడం నాకు చాలా చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులు మరియు వివిధ మండలాలకు సంబంధించిన ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థకు ప్రాధాన్యత మా ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యపై ప్రత్యేక శ్రద్ధ

**- విద్య పైన అనేక నిధులు కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**- ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి.**

**నారాయణఖేడ్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్య వ్యవస్థ పై అనేక నిధులు కేటాయించి నేడు ఆచరణలో చూపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ,ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుల వేదిక సమావేశంలో ప్రత్యేకంగా హాజరైన ఎం పీ షెట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్క సంవత్సరం పరిపాలనలో విద్య వ్యవస్థ పై అనేక మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతోని ప్రతి గ్రామాలలో పాఠశాల మరుగుదొడ్లు మరియు నీటి సమస్యల ప్రత్యేక సదుపాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో అప్పుల కుప్పలు చేసి మాకు ప్రభుత్వం ఏర్పడే సరికి చాలా ఇబ్బందులు ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య వ్యవసాయ ప్రత్యేకంగా నిధులు కేటాయించి గారెడిన పెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఏకకాలంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించి వారికి నియామక పత్రాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందని అన్నారు. ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులని పిల్లలకు భయంతో కూడిన విద్యను బోధించాలని వారు సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్తో



సమానమైన విద్యను బోధించాలని మీరు కూడా ఎప్పటికప్పుడు నేర్చుకొని విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఈ మధ్యలో నేను ప్రత్యేకంగా ఆకస్మిక పాఠశాల తనిఖీలు చేస్తున్నానని కొంతమంది ఉపాధ్యాయులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని అటువంటి వారిపైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి తో పాటు అనేక వ్యవహారాలలో తల దురుస్తున్నారని తన దృష్టికి వచ్చిందని అలా చేయకుండా మీరు విద్యార్థులకు సరైన న్యాయం చేసి వారి దేశ భవిష్యత్తుకు ప్రగతిని తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం అని మతపరమైన విద్వేషం ఎవరు కూడా చేయరాదని కోరారు. మతపరంగా రెచ్చగొడితే ఒక బంగ్లాదేశ్ శ్రీలంక లాగా మన దేశం కూడా అవుతుందని మనం ఐక్యంగా ఉంటేనే మన దేశానికి రాష్ట్రానికి అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. దేశం ఐక్యంగా ఉండాలంటే మనమందరం సమైక్యంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డికి సన్మానం

**రాయపోల్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి.**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా ఎన్నికైన నాయకులు జనరల్ సెక్రెటరీ కొంగరి అమరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ కరాటే మాస్టర్, దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కడవెర్గు గోపి, డాకూరి శ్రీకాంత్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపుకు కారణం అయినా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని సన్మానం చేశారు. అనంతరం సందర్భంగా ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ పోటీలో గెలుపొందిన యువ నాయకులను సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ యూత్ నాయకులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికలలో గ్రామాల్లో కీలక పాత్ర మీరే వహించి కాంగ్రెస్ పార్టీని



బలోపేతంకు కృషి చేయాలన్నారు. రాజకీయాల్లోకి యువత రావాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పడల రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 08**

శివ్వంపేట మండలం చెంది గ్రామానికి చెందిన చాకలి పార్వతమ్మ అనారోగ్యముతో మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాకి చెంది గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమములో మండల సీనియర్ నాయకులు నారా గౌడ్, చెంది గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, బల్వంత రెడ్డి,సతీష్ గౌడ్, ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, బసనగారి కరుణాకర్, రఘుపతి గౌడ్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌడిపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో అంధకారం.... ప్రయాణికులు అవస్థలు




**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 8**

మెదక్ జిల్లా కౌడిపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో విద్యుత్ లేక అంధకారం నెలకొంది దీంతో రాత్రి సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు మూడు, నాలుగు రోజులుగా ఈ సమస్య నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకు బస్సులు ఇతర ప్రాంతాలకు వెళుతుంటాయి అయితే విద్యుత్ లేక ప్రయాణ పాగణంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు విద్యుత్ అంతరాయ సమస్య ఉన్న అధికారులు పట్టించుకోకపోవడం లేదని ఆరోపించారు ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఆడపడుచు వివాహానికి పుస్తెమెట్టెలు అందించిన

**-మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త**

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 08**



శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల లక్ష్మీ – వేణు కూతురు వైష్ణవి వివాహానికి పుస్తెమెట్టెలు అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల లక్ష్మీ – స్వర్గీయ బొగ్గుల వేణు దంపతుల కూతురు వైష్ణవి వివాహానికి హాజరై ఆశీర్వాదాలు అందించిన మాజీ సర్పంచ్ బొగ్గుల సాలమ్మ ఉపసర్పంచ్ నాయిని వేమరెడ్డి, బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, చెర్వీరాల అశోక్ కుమార్, బొగ్గుల విజయ్ కుమార్ తదితరులు.

## అక్బర్ పేట భూంపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా కాకి కొండల్



**సిద్దిపేట,అక్బర్ పేట భూంపల్లి ప్రజా జ్యోతి :**

అక్బర్ పేట భూంపల్లి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా కాకి కొండల్, అధికార ప్రతినిధి కృపాకర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కార్యదర్శి దయాకర్ మాదిగ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొండల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు.

## స్వయంభు తిమ్మప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం



**గద్వాల డిసెంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలో వెలసిన ఆదిశిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా కుంభాభిషేకం, ప్రతిష్టలు, హోమాలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఆదివారం శివాలయంలో మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం హంపి పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు స్వామిజీవారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో జరిగిన హోమం కార్యక్రమంలో స్వామివారి చేతుల మీదుగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు దీరేంద్ర దాస్, అలంపూర్ ఆలయ అర్చకులు విక్రాంత శర్మ, బాసర ఆలయ అర్చకులు బాలకృష్ణ, మధుసూదనాచారి,రమేష్, శశాంకదాస్, రవి, పట్వారి అరవిందరావు,బాబురావు, చంద్రశేఖర రావు, వెంకోబారావు, నాగరాజు శర్మ,కైలాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దేవదాస్ పాస్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 08:**

అలంపూర్ నియోజకవర్గం ఐజా మండలం లింగాపురం గ్రామంలో రెవ,దేవదాస్ పాస్టర్ సేవ చేసేవాడు,కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున మృతి చెందడం జరిగింది.ఇటీ విషయం తెలుసుకున్న ఐజ మండల గ్రామాల పాస్టర్లమృతిచెందినటువంటి దేవదాస్ కుటుంబానికిపాస్టర్స్ సంఘాల నుండి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చినటువంటి వారు రాయల్ నడిగడ్డ పాస్టర్స్ ఫెలోషిప్ తరుపున 1)13.500 ఎల్కూర్ సంఘం. 2)10.000 మాన్ దొడ్డి సంఘము. 3)10000 డాక్టర్ ఏ.జె యేసు 10000 ఇటి కార్యక్రమంలో రెవ. చార్లెస్ రెవ. రవికుమార్ రెవ.శాంతి దాత రెవ.దాన అప్ప.ప్రభు కుమార్ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

## 2025 వ సంవత్సరంలో దేశ జనాభా లెక్కల సేకరణలో బీసీ కులగణనను చేర్చాలి

**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 08:**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో స్మృతివనం పార్కులో బహుజన రాజ్యసమితి పాల్గొని వారు మాట్లాడుతూ,,దేశంలో 2025 వ సంవత్సరం జనవరిలో చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అన్ని అంశాలతో పాటు,బీసీ కులాలకు సంబంధించిన జనాభా,వారి కులగణన ను కూడా తప్పనిసరిగా చేర్చాలని, తద్వారా బీసీ లను అన్ని రంగాలలో భాగస్వాములను చేయడానికి వీలవుతుందని,ముఖ్యంగా రాజకీయ పరమైన రిజర్వేషన్ లను కల్పించడానికి సులువుగా అవకాశం ఏర్పడుతుంది. 1931 లో సేకరించిన బీసీల కులాల లెక్కలు తప్ప, ప్రభుత్వాల దగ్గర బీసీ ల జనాభా సమాచారం లేకపోవడం దారుణమైన విషయం.2021వ సంవత్సరానాటి జనాభా లెక్కలు వాయిదా పడటం వల్ల దేశంలో జనాభా సమాచారం లేకుండా పోయింది.ఇప్పటికైనా సమగ్ర జనాభా లెక్కల సేకరణను చేపట్టాలి.బీసీ ల ఉద్యోగాల,రాజకీయ పరమైన రిజర్వేషన్స్ డిమాండ్స్ వచ్చినప్పుడల్లా కోర్టులు వారి కులగణన సమాచారం ఇవ్వకపోవడం వల్ల కోర్టులు కూడా ఏ తీర్పులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతున్నది.కనుక కేంద్రం వెంటనే సేకరణకు సంబంధించిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.లేదంటే అగ్రవర్ణ పెట్టుబడిదారుల వల్ల,బడా వ్యాపారుల వల్ల విపరీత దోపిడి వల్ల ఆధిపత్యంవల్ల, బహుజనుల భాగస్వామ్యం కొరవడి వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదాలు పొంచివున్నాయి.ప్రభుత్వాలు బీసీ ల డిమాండ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే బీసీలు పెద్ద ఎత్తున తమను తాము రక్షించుకోవడానికి, వ్యవస్థను కాపాడుకోవడానికి పోరాటంలోకి దిగాల్సి ఉంటుంది.కనుక ప్రభుత్వాలు బహుజనులకు తమ జనాభాకు తగిన అన్ని అవకాశాలు కల్పిస్తూ, భాగస్వామ్యాన్ని పెంచాలి.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివరాలలో ఎలాంటి తప్పులు లేకుండా, కులగణన వివరాలను వెల్లడి చేయాలి.ఈ కార్యక్రమంలో బహుజన రాజ్య సమితి అధ్యక్షుడు ఎం.వాల్మీకి,ప్రధాన కార్యదర్శి కే.వినోద్ కుమార్,సామాజిక ఉద్యమ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## జడ్చర్ల లో నవోదయ స్కూల్ ఏర్పాటుకు ఎంపీ డీకే అరుణ కృషి చేయాలి

**- మహబూబ్ నగర్ జడ్చర్ల మధ్యలో 30 ఎకరాల స్థలాన్ని తాను కేటాయిస్తా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**జడ్చర్ల డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)**



ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ పాఠశాలను జడ్చర్ల మహబూబ్ నగర్ మధ్యలో వల్లూరు ప్రాంతంలో నిర్మించేందుకు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ చొరవచూపి అందుకు కార్యాచరణ చేపట్టాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన రాజాపూర్ మండలంలో రంగారెడ్డి గూడ గ్రామంలో వెర్బ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17 లక్షల తో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జడ్చర్ల పట్టణానికి చెందిన మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు దాదాపు 40 లక్షలతో నిర్మిస్తున్న ఆలయ గోపుర నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లాకు నవోదయ పాఠశాలను ప్రకటించడం హర్షదాయకమని అన్ని పార్టీల సహాయ సహకారాలతో ఈ పాఠశాలను జడ్చర్ల మహబూబ్ నగర్ కు మధ్యలో గల వల్లూరు సమీపంలో 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అక్కడ నిర్మిస్తే ఇటు జడ్చర్లకు అటు మహబూబ్ నగర్ కు అందుబాటులో ఉంటుందని ఇక్కడ నవోదయ పాఠశాలను ఇక్కడ నిర్మాణం చేపట్టేందుకు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ చొరవ చూపాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని అన్నారు.ఈ విషయంలో రాజకీయాలకు పోకుండా అభివృద్ధి నే మతంగా ముందుకు వెళ్దామని ఈ విషయమై అతి త్వరలోనే ఎంపీ డీకే అరుణ ను కలిసి చర్చిస్తానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మీనాజ్, కౌన్సిలర్ విజయకుమార్, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**మక్తల్ ప్రతినిధి,డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):**



అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న 21 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. శనివారం తెల్లవారుజామున నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ, మాగనూరు, మక్తల్ , ఊట్కూర్, మరికల్ పరిసర ప్రాంత గ్రామలలో రాయచూరు జిల్లా మల్లాపురం గ్రామానికి చెందిన ఎరుకలి వీరేష్ అనే వ్యక్తి ప్రజల వద్ద రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి KA 36 C 3067 నెంబర్ గల బొలెరో ట్రాన్స్పోర్ట్ వాహనంలో ప్లాస్టిక్ సంచిలో 21 క్వింటాళ్ల బియ్యాన్ని కర్ణాటకలో తరలిస్తుండగా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ దగ్గర తెల్లవారుజామున మక్తల్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా 42 వేల విలువ గల 21 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని అట్టి వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఎన్ఫోర్స్మెంట్ డిటి గురు రాజ్ పంచనామా నిర్వహించి వాహనంలో తరలిస్తున్న బియ్యం పిడిఎస్ రైస్ అని నిర్ధారించి ప్రజల వద్ద తక్కువ ధరకు కొని కర్ణాటక రాష్ట్రానికి దొంగతనంగా తరలించి అధిక ధరకు అమ్ముతున్నాడని ఎన్ఫోర్స్మెంట్ డిటి గురురాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలియజేశారు.

# సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు**

కల్వకుర్తి, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) :

సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజనేయులు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14,15 తేదిలలో అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ బివి. రాఘవులు, ప్రజా వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ సభ్యులు, కార్యకర్తలు, సానుభూతి పరులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని మహాసభల సందర్భంగా నూతన కమిటీ నిర్మాణంతో పాటు అనేక ప్రజా సమస్యలపై చర్చించి, రాబోయే రోజుల్లో వాటి పరిష్కారం కోసం ఉద్యమాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అచ్చంపేట విస్తీర్ణం రీత్యా చూస్తే చాలా పెద్దది, పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఉన్న పాలకుల ఈ ప్రాంతం పై దృష్టి పెట్టలేదన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంత



వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకవస్తే కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ ప్రాంత యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.అనంతరం మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరుశురాములు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, గ్రామ శాఖల కార్యదర్శులు శ్రీనివాసులు, యాదయ్య, పరమేష్, మరియు సిఐటియు కెవిపిఎస్ నాయకులు శంకర్ ,మహేష్ ,అశోక్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పోస్టులను భర్తీ చేయాలి

**-ఎమ్మెల్యేకు డి ఎస్సి అభ్యర్థుల వినతి**

నాగర్ కర్నూల్,డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)

ఉర్దూ మీడియం పోస్టులను భర్తీ చేయాలని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి డీఎస్సీ అభ్యర్థులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా డిఎస్సి అభ్యర్థులు మాట్లాడుతూ 2024లో జారీ అయిన డీఎస్సీ 2024 నోటిఫికేషన్ లో రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఖాళీగా ఉన్న మొత్తం 1,183 మంది ఉపాధ్యాయ పోస్టులకు గాను కేవలం 511 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయని మిగతా 672 పోస్టులు ఎస్సీ,ఎస్టీ మరియు బీసీ లోని బిసి ఏ, సి, డి కేటగిరీలకు రిజర్వు అయి ఉన్న కారణంగా ఆ కేటగిరి అభ్యర్థులు లేక పోస్టులు భర్తీ కాలేదన్నారు.దీనివల్ల ఉపాధ్యాయులు లేక ఉర్దూ మీడియం పాఠశాలలు వెనుకబడి పోతున్నాయని గతంలో కూడా ఇలాంటి సమస్య వల్ల చాలా పోస్టులు భర్తీ కానప్పుడు ఇప్పటి కాంగ్రెస్,టిడిపి ప్రభుత్వాలు డీఎస్సీ 2001-22 ఏపీపీఎస్సీ 1997 రిక్రూట్మెంట్లలో ఆ రిజర్వ్ సీట్లకే డి రిజర్వ్ చేసి ఖాళీగా ఉన్న పోస్టులను ఉర్దూ మీడియం అభ్యర్థులతో నింపారని తెలిపారు. ఇలా భర్తీ చేయడం వల్ల డీఎస్సీ అభ్యర్థులకు, పాఠశాలలకు రెండింటికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. చదువుకుని ఎప్పటినుంచో వేచి ఉన్న తమలాంటి అభ్యర్థులకు ఉద్యోగాలు వస్తాయని ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి పాఠశాలల్లో విద్యార్థులకు లాభం కూ రుతుందని, ఉర్దూ మీడియం పాఠశాలలు బలేతమవుతాయని అన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో



కూడా ఎప్పటినుంచో ఖాళీగా ఉన్న 15 ఉర్దూ మీడియం టీచర్ పోస్టులకు భర్తీ అవుతాయని ఈ అంశంపై తగు చర్యలు తీసుకొని ఆ పోస్టులను డి రిజర్వ్ చేసి డీఎస్సీ రెండవ జాబితా విడుదల అయ్యేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఉర్దూ మీడియం అభ్యర్థులకు న్యాయం జరిగిందని ఇప్పుడు కూడ న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు.2024 డీఎస్సీలోనే రెండవ మెరిట్ జాబితా జిల్లాల వారీగా ప్రకటించి రాష్ట్రంలో మిగిలిన 672 పోస్టులు భర్తీ చేసి ఉర్దూ మీడియం అభ్యర్థులకు తగు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు కాజా బాబా,సొసైటీ కన్వీనర్ న్యాయవాది ఎండి అమీద్,ఎండి. అహమ్మద్, ఎం.డి సంధాని,హారున్ అలీ, డి ఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# సర్వోదయ విద్యాసంస్థ దివ్యాంగుల పాలిట వరదాయని

**-దివ్యాంగుల సంఘం నాయకులు నాగభూషణం**

నాగర్ కర్నూల్, డిసెంబర్ 08 ప్రజా జ్యోతి

సర్వోదయ విద్యాసంస్థ దివ్యాంగులకు అందించిన సేవలు ఎనలేనివని రాష్ట్ర దివ్యాంగుల సంఘం నాయకులు నాగభూషణం అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని శారీరక మరియు బధిర విద్యార్థులకు సేవలు అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయుటకు జాతీయ సర్వోదయ నాయకుడు భూదానం సుబ్బారావు కుటుంబం అందించిన విశేష సేవలు అపూర్వమైనవని అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు చక్కని నడవడికను సామాజిక బాధ్యతలను నేర్పిన సర్వోదయ పాఠశాల రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలిచిందని దానికి ఉదాహరణగా వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులే సాక్ష్యం అని అన్నారు.అనంతరం సర్వోదయ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను



సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్వోదయ విద్యా సంస్థ వ్యవస్థాపకులు భూదానం సుబ్బారావు,చైల్డ్ రైట్స్ ఫోరం బాధ్యులు నబి, వేణు, కోఆర్డినేటర్ లలితమ్మ తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్దూర్ డివైడర్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

**-మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్08:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో రోడ్డు డివైడర్ అసం పూర్తిగా ఉండడం వలన వాహనా దారులకు ప్రజలకు చాలా ఇబ్బంది కరంగా మారింది. మద్దూరు మండల కేంద్రానికి 50 గ్రామాల ప్రజలు వివిధ సమస్యల మీద మద్దూరు మండలానికి వస్తుంటారు కావున వారికి చాలా ఇబ్బందికరంగా రోడ్డు తయారయింది. రోడ్డుపైన రెండు ఎదురెదురుగా బస్సులు వస్తే పోవడానికి కూడా వీలు లేదు.ఈ విషయంపై అధికారులకు చెప్పిన ఎవరు పట్టించుకోవడం లేదు కావున ప్రభుత్వం స్పందించి మద్దూరు మండలంలో రోడ్డు డివైడర్లు త్వరగా పూర్తి చేయాలని మద్దూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్ డిమాండ్ చేశారు. లేని యెడల ప్రజలతో కలిసి రోడ్డుపైన ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



నాగర్ కర్నూల్ (టౌన్), డిసెంబర్ 08 ప్రజాజ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారి పై గాయత్రి హాస్పిటల్ పక్కన నాగర్ కర్నూల్- అచ్చంపేట రోడ్డు పై చందుపట్ల గ్రామానికి చెందిన రవి గౌడ్ అనే వ్యక్తి ఆక్సిడెంట్ కు గురైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. యాక్సిడెంట్ కు గురి అయిన రవి గౌడ్ కు తీవ్ర గాయాలయ్యాయి వివరాలు తెలియాల్సి ఉంది.

# వింత లేగే దూడ జననం



నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 08 ప్రజా జ్యోతి

పెద్ద కొత్త పల్లి మండల పరిధి లోని జొన్నల బొగడ గ్రామంలో ఒక గేదెకు వింత దూడ జన్మించింది. గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన గేదె శనివారం తెల్లవారుజామున ఒక దూడలు జన్మనిచ్చింది, దూడ నాలుగు కాళ్లతో కాకుండా రెండు కాళ్లతో జన్మించి పంది ముఖంతో ఉంది. వింతలు చూడడానికి చుట్టుపక్కల ప్రజలు వింతలుగా వచ్చారు,దూడ ఆరోగ్యంగా లేదని రైతులు తెలిపారు.

# చలో అసెంబ్లీని విజయవంతం చేయండి

-గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపుదలకై
ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



గద్వాల్( ప్రజా జ్యోతి) డిసెంబర్ 08:

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో టి.యు.సి.ఐ కార్యాలయంలో వివిధ గ్రామాల నుండి గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందితో జనరల్ బాడీ క్రమానికి సి,హనుమంతు అధ్యక్షత వహించాడు గ్రామపంచాయతీ కార్మికుల యొక్క వేతనాలను ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడం సిగ్గుచేటని రెక్క ఆడితే గాని డొక్కా ఆడని పేద గ్రామపంచాయతీ సిబ్బందికి నెలలు గడుస్తున్న వేతనాలు ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటుగా ఉంది గ్రామాల్లో కార్మికులు ఏమి తిని కుటుంబాన్ని పోషించుకోవాలి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు బాగా లేకపోతే ఎలా చూసుకోవాలి కాబట్టి ప్రభుత్వం కార్మికులకు తక్షణమే జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి.యు.సి ఐ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికుల పనిచేస్తున్నారు. వీరికి కేవలం నెలకు 9,500 చెల్లించుచున్నారు. ఇదే పని నిర్వహించే మున్సిపల్ సిబ్బందికి 16,000 వేతనాలు అందుతున్నాయి.కనుక మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారము గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది కూడా వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లో పనిచేసేది కార్మికులే గ్రామాల్లో పనిచేసేది కార్మికులే మున్సిపల్ లో పనిచేసే వారికి 16000 వేల జీతం ఎందుకు ఇస్తున్నారు గ్రామాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎందుకు జీతాలు తక్కువ ఇస్తున్నారు కోర్టు అదేసన్ సారంగా అందరికీ సమానంగానే జీతాలు ఇవ్వాలి కదా. గత పది సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుల యొక్క శ్రమ ఫలితంగా ప్రభుత్వానికి అనేక అవార్డులు వచ్చాయి.కానీ అవార్డుల వర్షం కురిపించిన గ్రామపంచాయతీ సిబ్బందికి ఎలాంటి రివార్డులు ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి అధికారంలో కొచ్చి యాడాది గడుస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. 2016 సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వమని తీర్పును ఇచ్చింది.దీనినే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం ఈసభ్య సమాజానికి సిగ్గుచేటు.నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజయోత్సవాల పేరు మీద తమ పాలన పూర్తయిన సందర్భంలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. కార్మికుల తమ డిమాండ్లను పరిష్కరించాలని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సి హెచ్ రామచందర్.మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్. ప్రగతిశీల గ్రామపంచాయతీ కార్మిక యూనియన్. జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర రాములు, వెంకట్రామారెడ్డి, నాగరాజు,హనుమంతు, సవరన్న,రంగన్న మరియు రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 10 ఏళ్ళలో బిజెపి ప్రభుత్వం ఎన్ని హామీలు నెరవేర్చిందని ప్రశ్నించిన యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్



కల్వకుర్తి, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి) :

గడిచిన పది సంవత్సరాలలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్ని హామీలు అమలు చేసింది ప్రజలకు క్షుణంగా వివరించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ బిజెపి ప్రభుత్వాని ప్రశ్నించారు.ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమాశంలో అనిల్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలనుండి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏ ఒక్క హామీ అమలు చేయలేదని,ఏం మొహం పెట్టుకొని బిజెపి నాయకులు ర్యాలీలు చేస్తున్నారని అన్నారు. మోదీకా గ్యారెంటీలకి పంగనామం పెట్టినందుకా, నల్లధనం అంత తెస్తా అని ప్రజల చెవులలో పువ్వు పెట్టినందుకా, ఆ నల్లధనం తెస్తే ఒక్కొక్కరికి 15 లక్షలు ఆకౌంట్ లో వేస్తానని హామీ ఇచ్చినందుక,బడ్జెట్ లో తెలంగాణకి గుండుసున్నా ఇచ్చినందుకా, గత పదేళ్లలో ఒక్క కేంద్ర విద్యాలయాలని తెలంగాణకి ఇవ్వనందుకా,దేనికోసం ర్యాలీ చేస్తున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతు రుణమాఫీ చేసిందని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే సిలిండర్, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం జరిగిందని, వరి రైతులకు 500 బోనస్ ఇస్తుందని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ వారికి 48 గంటల్లోనే డబ్బులు వేస్తుందని, మహిళలకి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు.రేవంత్ రెడ్డి నాయకత్వం పై ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంతో పని పాట లేకున్న ఆడవారు బస్సులో ఎక్కి పట్నం తిరుగుతున్నారని మహిళలను అవమానపరిచే విధంగా బిజెపి నాయకులు ఆచారి మాట్లాడడం సమంజసం కాదని తక్షణమే మహిళ లోకానికి ఆచారి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అభినవ్ రెడ్డి, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు, యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా,ప్రధాన కార్యదర్శి పురుషోత్తం,యువజన కాంగ్రెస్ వెల్దండ మండల ఉపాధ్యక్షులు మహేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య గౌడ్ ,శ్రీహరి, కడ్తాల్ మండల్ ఉపాధ్యక్షులు సాయి, నాయకులు కురుమూర్తి, మల్లేష్ గౌడ్, శివ, ధర్మ, రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న ఉచిత కంటి చికిత్స శిబిరం

నాగర్ కర్నూల్, డిసెంబర్ 08 ప్రజాజ్యోతి

జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ లో ఈనెల 11(బుధవారం) ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు సాధారణ పరీక్షలు నిర్వహించి క్యాటరాక్టు పొరగల వారికి ఉచితంగా ఆపరేషన్లు మహబూబ్నగర్ వెనుగొండ లయన్ రామిరెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వారా ఎనుగొండ కు పంపించడం జరుగుతుందని పరీక్షలు చేసుకునేవారు తమ వెంట ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డు ఓటర్ కార్డు ఆరోగ్యశ్రీ ఏదేని ఒక గుర్తింపు కార్డు జిరాక్స్ తో పాటు సెల్ఫోన్ నెంబర్ని తమ వెంట తెచ్చుకోవాలని కోరారు ఇతర వివరాలకు 944087656లో సంప్రదించాలని అన్నారు.

## చౌదరిగూడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా - ఎమ్మెల్యే శంకర్

-చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):

చౌదరిగూడ మండలం కేంద్రంలో 5 వ సీజన్ చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ కార్యమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గతంలో అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం అయ్యిందని, ప్రణాళిక బద్దంగా అభివృద్ధి జరగలేదు అని పేర్కొన్నారు. కానీ నేడు ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. అతి త్వరలో అన్ని కార్యాలయాలు నిర్మించి మండల వాసుల కష్టాలను తీరుస్తాను అని తెలిపారు. ఉమ్మడి కొందుర్గ్ మండలం ను నియోజకవర్గంలో ఒక గొప్ప, అభివృద్ధి చెందిన మండలాలుగా తీర్చిదిద్దుతాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఇజాజ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్ర బాబు, మాజీ సర్పంచులు బాలరాజు, సలీం, నాయకులు ఖదీర్, పాపయ్య, గోపాల్, శివ, గోపాల్ రెడ్డి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## 126 డివిజన్ జగద్గిరిగుట్టలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శివ నగర్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి జెండా ఆవిష్కరించి అనంతరం కాలనీ వాసుల సి.సి రోడ్స్ అభివృద్ధి కొరకు తెలుపగ అక్కడి రోడ్లను పరిశీలించి సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సాంబశివరావు, సంతోష్, రామకృష్ణ, జావిద్, రవీందర్, శ్రీనివాస్ చారి, నాగరాజు, మాధవరావు, రాఘవేంద్ర, కుర్మయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, నరేందర్ రెడ్డి బుచ్చిరెడ్డి, రత్నేశ్వర రావు, రత్నకుమారి, అనిత, వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణ, వేణు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సేవలు ప్రారంభం

**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పాల్గొన్న పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు**

**- తెలంగాణలో టీ ఫైబర్ సేవలను ప్రారంభించిన:మంత్రి శ్రీధర్ బాబు**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్08:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వార టీ ఫైబర్ సేవలను మంత్రి ప్రారంభించారు.ఆదివారం రోజున హైదరాబాద్ లోని పార్క్ హయత్ హెూటల్లో జరిగిన ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీ–ఫైబర్ సేవలను ప్రారంభించారు. టీ– ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ తక్కువ ధరకే ఇవ్వనున్నారు.ముందుగా పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్,సంగారెడ్డి జిల్లా సంఘంపేట, నారాయణపేట్ జిల్లా మద్దూరు గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సేవలు ప్రారంభించారు. ఇక, అంతేకాకుండా మీసేవా మొబైల్ యాప్ను కూడా మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. టీ ఫైబర్తో టీవీ, టెలివిజన్, కంప్యూటర్ సేవలకు ఉపయోగం ఉంటుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని.. ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు.ఇదిలాఉంటే, గతంలో కేంద్ర టెలికాం, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో



భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లోని 63 లక్షల గృహాలు, పట్టణ ప్రాంతాల్లోని 30 లక్షల గృహాలకు నెలకు రూ.300కే ఫైబర్ కనెక్షన్ కల్పించాలని లక్ష్యంగా పెట్టకున్నట్లు చెప్పారు. టీ–ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు,మండలాలు, జిల్లాలకు ఆప్టికల్ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా కనెక్టివిటీని కల్పించడం తమ ఉద్దేశమని తెలిపారు. 65,500 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ (గవర్నమెంట్ టూ గవర్నమెంట్), జీ2సీ (గవర్నమెంట్ టూ సిటీజన్) కనెక్టివిటీ కల్పించడంతో పాటు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 30 కేబుల్ టీవీ, ఈ–ఎడ్యుకేషన్ సేవలు అందించాలని తమ ప్రభుత్వం భావిస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్రంలో 300 రైతు వేదికలకు టీ–ఫైబర్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోందని చెప్పారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలకూ టీ– ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని కూడా చెప్పారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మండలం పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు అధికారులు టెలివిజన్ కంపెనీ టెక్నికల్ ఇంజనీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక పోరును ఉధృతం చేయాలి

**-డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్**

**నాగర్ కర్నూల్,డిసెంబర్ 08 ప్రజా జ్యోతి**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో సామాజిక పోరును ఉధృతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ పిలుపునిచ్చారు. ఆదివారం తాడూరు మండల పరిధిలోని అంతారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించి జోహార్లు అసమర్పించారు. అనంతరం కొమ్ము భరత్ మాట్లాడుతూ నేటికీ దేశంలో రాష్ట్రంలో అసమానతలు ఆర్థిక దోపిడీలు కొనసాగడం పాలకవర్గాలకు సిగ్గుచేటని, ఆ మహనీయుడు ఏనాడో రాజ్యాంగంలో అంటరానితనాన్ని నిషేధించినా నేటికీ కొనసాగడం దళితుల పై దాడులు షరా మామూలుగా కొనసాగడం అత్యాచారాలు జరగడం పాలకులకే తరమంపు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి, జయంతిలకు పూల మాలలు వేసి చేతులు దులుపుకోవడం తప్ప దళిత జాతి అభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్నది ఏమి లేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం 12 లక్షలు అర్హులకు చెల్లించేందుకు ఆ




పథకాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం సంపదలో వాటా కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యోగాల కోసం బడ్జెట్లో సరైన వాటా కోసం ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలకు దళితులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పల్లె రాజు, అంజనేయులు, కృష్ణయ్య, హనుమంతు, వెంకటయ్య, శీను, కృష్ణమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ లో మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకలు...

**- పాల్గొన్న కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 12 సెంటర్ రోడ్డులో శనివారం రాత్రి జరిగిన మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకల్లో చర్చి ఫాదర్ ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శాంతికి మారుపేరే క్రిస్మస్ వేడుకలన్నారు.ఈ విధంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర నాయకులను క్రిస్మస్ వేడుకల నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్స్ అలిగశన్, సోలమన్, జైపాల్ రెడ్డి, తెట్టేబావి ఆనంద్, కృపాల్ రెడ్డి, ప్రమోద్, గడ్డం



సునీల్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, అహెూలియా, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డీ, అశోక్, కమతం లత, కృష్ణా రెడ్డి, ఇబ్రహీద్, రవి మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సాయి కృష్ణజా హిల్స్ కాలనీ వాసులకు సి . సి రోడ్స్

**–ఇతర అభివృద్ధి పనుల కొరకు ఇంచార్జి కొలన్ హన్మంతన్న భరోసా**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి )**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని సాయికృష్ణా హిల్స్ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి కాలనీ సి . సి రోడ్స్ మరియు ఇతర అభివృద్ధి పనుల కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 17 వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి, వెంకటేశ్వర్లు, జనార్దన్ రెడ్డి, విజయ్, నాగేశ్వం రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కు వినతి పత్రం

**–నిజాంపేట్ మున్సిపల్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నిర్మించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద గౌడ్ కు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను మూడుసార్లు అసెంబ్లీకి పంపినటువంటి నిజాంపేట్ ప్రజలకు ఎల్లకాలం రుణపడి ఉంటానని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఎవరు అధర్యపడవద్దని, బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ ల భవన నిర్మాణాలకు నేను సహకరిస్తానని అదేవిధంగా అధికారులతో సంప్రదింపులు చేసి భవనం నిర్మించి పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కూడా చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలగం చంద్రయ్య, బురికి రాములు, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మధుయాష్కి గౌడ్

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**

చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ అన్న కూతురు వివాహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ మరియు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మరియు ఎల్బీనగర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే ముద్దగోని రామ్మోహన్ గౌడ్ మరియు కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఉత్సాహంగా పనిచేస్తున్నాం....

**- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గత రెండు రోజులుగా కార్యకర్తలు, నాయకులు బస్తీల్లో, కాలనీల్లో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రచారం చేశామన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడలో ఇంటింటికి తిరిగినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవిధంగా అయితే పనిచేశామో అదేవిధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల్లోనే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల్లో సైతం ఒక ఊపును ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, మధు మోహన్, బందిగా బాలనర్సింహ గజనంద్ శేఖర్, జెల్లా శివ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడోత్సవాలు ప్రారంభం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఎల్బీ స్టేడియంలో సోనియాగాంధీ ఛాలెంజ్ ట్రోఫీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అంజన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మరియు తెలంగాణ ఒలంపిక్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు కోశాధికారి ఎం రవి కుమార్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష పల్లెల శ్రీనివాస్ రెడ్డి మరియు కోచులు చంద్రమోహన్ గౌడ్ లింగం గౌడ్ రాజు మొదలగువారు ఎల్బీ స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్వాగతం పలుకుతున్న కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి గోపాల్ ముదిరాజ్ విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాభిమానులు రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

పటాన్ చెరు జిహెచ్ఎంసి పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ నూతన పాలకవర్గాని కాలనీ నివాసితుల సమావేశంలో కొత్త పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షుడిగా అమరెందర్, జనరల్ సెక్రెటరీగా జనార్ధన్, ట్రెజరీ గా జ్యోషి కుమార్, ఎన్నికయ్యారు వీరు పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు, మహిపాల్ రెడ్డి ఎన్నికైన నూతన కమిటీని సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, పారి శుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, భద్రత మరియు నివాసితుల ప్రత్యేక ప్రణాళికలు రూపొంది స్తామని తెలిపారు కాలనీ భద్రతను పెంపొందించేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వీధి దీపాల నిర్వహణ మరియు పర్యావరణ పరి రక్షణ కు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మాదిరి పృధ్వి, రాఘవేందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీరాములు, అమరేందర్ రెడ్డి, నారాయణ, బలవంత్, తదితరులు పాల్గొన్నారు.



# ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్ ప్రారంభం

**- ఇది అడ్వాన్స్ క్యాన్సర్, స్కిన్ కేర్ సెంటర్**

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** అడ్వాన్స్ క్యాన్సర్, స్కిన్ కేర్ కోసం ఏర్పాటు చేసిన 'పై ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్'ను ఆధ్యాత్మిక గురువు ఆచార్య సత్యనారాయణ కొంపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానికులకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్, సౌందర్య కన్సల్టేషన్లు అందించనున్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నిపుణులు డాక్టర్ భరత్ పటోడియా మాట్లాడుతూ ఈ కేంద్రం అధునాతన క్యాన్సర్ చికిత్స, ప్రీమియం సౌందర్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాదులో ఇది మూడో కేంద్రం అన్నారు. గచ్చిబౌలి, నల్లగండ్లలో రెండు కేంద్రాలు కలవన్నారు. ఈ రెండింటిని ఎయిగ్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గతంలో ప్రారంభించారని తెలిపారు. ఈ ఆంకాలజీ సెంటర్ రొమ్ము, ప్రోస్టేట్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, ఇన్ఫ్యూషన్ చైర్స్, ప్రైవేట్ క్యాబిన్లు తదితర అధునాతన మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. ఇవి రోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటాయన్నారు. ఈ కేంద్రంలో అనుభవజ్ఞులైన క్యాన్సర్ వైద్యులు, సర్టిఫికెట్ పొందిన నర్సుల బృందం కలదన్నారు. క్లినిక్ క్యాన్సర్ రోగుల పూర్తి అవసరాలను తీర్చడానికి కీమోథెరపీ, సర్జరీ, రేడియేషన్ థెరపీ, పెయిన్ రిలీఫ్, న్యూట్రిషనల్ కౌన్సెలింగ్, సైకలా జికల్ సపోర్ట్తో సహా అధునాతన క్యాన్సర్ చికిత్సలు వంటి అనేక రకాల సేవలను అందిస్తుం దని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ డెర్మటాల జిస్ట్ డాక్టర్ శాలిని పటోడియా మాట్లాడుతూ అంబర్ క్లినిక్స్ వ్యక్తిగత సౌందర్య అవసరాలకు అను గుణంగా ప్రీమియం, అధునాతన కాస్మెటిక్ డెర్మ టాలజీ చికిత్సలను అందిస్తుం దన్నారు. ఈ చికిత్సల్లో శస్త్ర చికిత్స అవసరం లేకుండా ముఖ చికిత్స, ముడతల తగ్గింపు కోసం బోటాక్స్, ఫిల్లర్లు, కొవ్వును తగ్గించడానికి స్కల్ప్టింగ్ టెక్నాలజీలు, అధు నాతన లేజర్ టెక్నాలజీ తో పచ్చబొట్లు తొలగించడం, మృదు త్వాన్ని మెరుగు పరచడానికి వ్యక్తిగత చికిత్సలు, లేజర్ హెయిర్ రిమూవల్, హెయిర్ ట్రాన్స్ప్లాం టేషన్, పీఆర్పీ/జీఎఫ్సీ వంటి సేవలు ఉన్నాయని చెప్పారు. ప్రత్యేక మైన పరికరాలలో ట్రిపుల్ వేవ్లెంగ్త్ లేజర్, క్రయోలి పోలిసిస్, పెల్విక్ మసిల్ టోన్ టెక్నాలజీలు ఉన్నాయని తెలిపారు.



# స్మై డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "స్మై డెంటల్ హాస్పిటల్" ను ఆదివారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మంత్రి దామోదర్ రాజనర్సింహ కి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ అత్యాధునిక వసతుల తో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ ప్రజా సేవయే పరమావధిగా పనిచేస్తూ దిన దినాభివృద్ధి చెందాలన్నారు తదంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... సేవా దృక్పథంతో మంచి వైద్యాన్ని అందుబాటు ధరలో అందిస్తూ పేరు గడించాలన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అధునాతన హంగులతో ఈ స్మై డెంటల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అరుణ్ తేజ ఎండీఎస్ , ప్రజా ప్రతి నిధులు, సీనియర్ నాయకులు , కాలనీ వాసులు, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులకు తోడ్పడాలి

- మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నరసింహ
- మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
- మండల కాంగ్రెస్ కార్యాలయంలో అవగాహన సదస్సు

యాచారం, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామాల్లో అధికారులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సహకరించాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేటి నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం పంచాయతీ అధికారులు గ్రామాల్లో పర్యటించనున్నారని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ శాఖ



అధ్యక్షులు స్వయంగా వారి వెంటనుండి తోడ్పాటును అందించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ఎస్సి సేల్ మండల అధ్యక్షులు చిన్నోళ్ళ మల్లేశ్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జై సేవాలాల్ చలో హైదరాబాద్ "మా హక్కులను సాధించుకుంటాం

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

గిరిపుత్రులంతా తమ హక్కుల సాధన, తమ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమానికి సిద్ధం కావాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ ఈ సందర్భంగా అన్నారు. ఈ నెల 22న బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించ తలపెట్టిన సేవాలాల్ బం జార సంఘం 10వ వార్షికోత్సవ మహా సభల కరపత్రికలను లింగోజిగూడ డివిజన్లో విడుదల చేశారు. ఈ సంద ర్భంగా సంఘం అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ మాట్లా డుతూ గిరిపుత్రుల హక్కుల సాధన, ఆయా , తండాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పోరాడవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమాల్లో గిరిజనులంతా అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా అన్నారు , ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రతియేట రూ. 5కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే విధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, లావాని భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్



జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని, పార్లమెంట్లో సేవాలాల్ మహా రాజ్ విగ్రహం ప్రతిష్ఠించాలని, ఇండ్లులేని గిరిజనులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం సలహాదారుడు వెంకటేశ్, రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ నాయక్, మహిళా అధ్యక్షురాలు సక్రీబాయి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చందునాయక్, గ్రేటర్ హైదరా బాద్ అధ్యక్షుడు రామ్లాల్ నాయక్ పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి )

పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో భాగంగా చర్చి గాగిల్లాపూర్ లో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్లు స్పాన్సర్ సయ్యద్ హమీద్ పేర్కొన్నారు. స్థానిక భారత రాష్ట్ర సమితి చర్చ్ గాజుల్లాపూర్ నాయకుడు రాత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 40 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన 30 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా స్పాన్సర్ హమీద్ మాట్లాడుతూ మహిళలు వారి సొంత కాళ్లపై నిలబడేలా కుటీర పరిశ్రమలు, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆర్థికంగా మహిళలు ముందుండాలన ఉద్దేశంతో కొంతమంది పేద మహిళలను గుర్తించి ఆదివారం వారందరికీ కుట్టు మిషన్లను ఇతర సామగ్రిని అందజేయడం జరిగిందన్నారు. అనంతరం టిఆర్ఎస్ నాయకుడు రావద్దు మాట్లాడుతూ తమ బస్తీలో సుధాకర్ హమీద్ మహిళలకు ఉదార స్వభావంతో కుట్టు మిషన్లు అందజేయడం ఎంతో సంతోష్ కరమన్నారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్లు అందజేసిన హామీలను స్థానికులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇప్పుడు చెప్పారు. స్థానిక కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, తో పాటు మహమ్మద్ రషీద్ కాజి , మహిళలు పాల్గొన్నారు.









# 108 లో ఉద్యోగాలకు ఆహ్వానం





చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):

108 అంబులెన్స్లో డ్రైవర్ ఉద్యోగాల మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు. డ్రైవర్ ఉద్యోగాల కోసం 10 వ తరగతి విద్యార్హత, డ్రైవర్ లైసెన్స్తో పాటు మూడేళ్ల అనుభవంతో 35 ఏళ్ల లోపు వయసు వారు అర్హులని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బీఎస్సీ లైఫ్ సైన్స్,బీఎస్సీ ఎంఎల్ టీ, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం,ఏఎన్ఎం, డీఎంఎల్టీ, ఎంల్టీ ఏదో ఒక కోర్సులో విద్యార్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 10 గంటల నుండి రెండు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని , వివరాలకు 9393778877 నంబర్ను సంప్రదించాలని కోరారు. ఆసక్తిగల అభ్యర్థుల తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు ఒక జిరాక్స్ సేట్ ను వెంట తీసుకొని హాజరు కావాలని సూచించారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదు

- బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన పురం శిశు పాల్

చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):



తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడమంటే ఉద్యమాన్ని అవమానించడమేనని బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన పురం శిశుపాల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తితోనే ప్రజానీకం అంతా ఉద్యమంలోకి కదిలారని గుర్తు చేశారు. ఎక్కడ మీటింగులు పెట్టినా, నిరసనలు తెలిసినా తెలంగాణ తల్లికి దండం పెట్టి మొదలు పెట్టే వాళ్లమని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాంటి తల్లి ని మార్చడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహాలు, చిహ్నాలు మార్చుకుంటూ పోవడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. ఇలాగే వదిలేస్తే రాష్ట్రం పేరు కూడా తెలంగాణ ప్రదేశ్గా మారుస్తారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మార్పే పనులు మాని ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. లేదంటే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఎదురుగా రెండు కార్లు ఢీ

- ఒకరికి గాయాలు, మరొకరి పరిస్థితి విషమం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని పెద్ద చింతకుంట జల హనుమాన్ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారిపై మెదక్ నుంచి స్విఫ్ట్ డిజైర్ హైదరాబాద్ వెళుతుంది. మార్గమధ్యలో అదే సమయానికి హైదరాబాదు నుండి మెదక్ కు వెళ్తున్న ఇన్నోవా కారు రెండు బలంగా ఢీకొన్నాయి. ప్రమాదంలో కార్లు ధ్వంసం అయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నర్సాపూర్ కు తరలించారు. ప్రమాదంలో ఒకరికి గాయాలు కాగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణ



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 8(ప్రజాజ్యోతి)**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో రేపు నిర్వహించ తల పెట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ జేఏసీ అధ్యక్షులు వద్దిగళ్ల బాబుపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మునగనూరు గ్రామం జిన్నారం కాలనీ లో మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ కన్వీనర్ బోసు పల్లి ప్రతాప్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెస్ పి అధ్యక్షులు రవిగాళ్ళ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ, ప్రొఫెసర్ ఖాసీం సార్ రావడం జరుగుతుందని ఏబిసిడి వర్గీకరణ ప్రాముఖ్యత గురించి తెలుసుకొని కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చిగళ్ల చందు, జంగయ్య, అశోక్, దోమలపల్లి ఓంకార్, మల్లెల లింగం, చెన్నమ్మ, అండాలు, మంగమ్మ, స్వాతి, గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

## వైదేహి ఫౌండేషన్ సౌజన్యంతో పేదలు, అనాథలకు ఉచితంగా 90 క్వింటాళ్ల బియ్యం పంపిణీ

### - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**

నిరుపేదలకు, వృద్ధులకు అనాథలకు అండగా నిలిచి పిఎన్ఎం స్కూల్ యాజమాన్యం ఆదుకోవడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పిఎన్ఎం స్కూల్ వారి ఆధ్వర్యంలో శివానంద ఆశ్రమం, అమ్మ నాన్న ఫౌండేషన్, వైదేహి ఫౌండేషన్ వారితో పాటు మరికొన్ని ఆశ్రమాలకు పిఎన్ఎం స్కూల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా 90 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పిఎన్ఎం స్కూల్ ఏర్పాటు నాటి నుండి ప్రతి సంవత్సరం సామాజిక సేవలు అందించడంలో ముందుం టుందని వృద్ధులకు, అనాథలకు సరుకులను పంపిణీ చేయడం సంతోష మన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం గర్వకారణ మని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమం లో చింతపట్ల హనుమంత రావు, అశ్విని, సుబ్బారావు, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత పెంచడంలో అభ్యుదయ పాఠశాల కృషి గొప్పది

**ముషీరాబాద్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు నోచుకోని కాలంలో పాతబస్తీలో లక్షలాది మంది విద్యార్థులను తీర్చిదిద్ది అక్షరాస్యత శాతాన్ని పెంచిన ఘనత జియాగూడలోని అభ్యుదయ శిక్షా సమితికి, అభ్యుదయ పాఠశాలకే దక్కుతుందని ఆ విద్యాసంస్థకు చెందిన 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు హెచ్.నరేష్, బి.గోపాల్, ముఖేష్, బాలకృష్ణలు పేర్కొన్నారు. జియాగూడ దుర్గానగర్ లోని అభ్యుదయ ప్రాథమికోన్నత పాఠశాలలో 2005 బ్యాచ్ ఎస్.ఎస్.సి పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు విచ్చేసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమను విద్యావంతులుగా తీర్చిదిద్దిన బడి సేవలను వారు కొనియాడారు. ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు వారు నోటు పుస్తకాలతో పాటు 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ టెక్స్ట్ స్టడీ మెటీరియల్ బుక్కు ఉచితంగా అందజేశారు. పాఠశాలలో తాము చదివిన చిన్ననాటి పాత జ్ఞాపకాలను వారు నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర మహిళా పరస్పర వినియోగదారుల సహకార సంగం రాష్ట్ర డైరెక్టర్ గా పర్వత సంధ్య రాణి, సతీష్ కుమార్ ఎన్నిక...

**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణా రాష్ట్ర మున్నూరుకాపు మహిళా పరస్పర వినియోగదారుల సహకార సంగం సంస్థను మేడ్చల్ జిల్లా పరిధిలోని ఒంటిమామిడి లో తెలంగాణలో ఉన్న 33 జిల్లాలకు 33 మంది డైరెక్టర్లను ఆదివారం ప్రకటించారు. తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర మహిళా పరస్పర వినియోగదారుల సహకార సంగం పుట్టం పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పలు జిల్లాలకు సంబంధించి డైరెక్టర్ల ను ఎన్నుకున్న పర్వంలో మేడ్చల్ జిల్లా శేర్లింగంపల్లి నియోజకవర్గం చెందిన పర్వత సంధ్యా రాణి, సతీష్ కుమార్ పటేల్ పటేల్ ని రాష్ట్ర డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరంపర్వత సంధ్యారాణి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర మున్నూరు కాపు మహిళా పరిస్పర సంగం డైరెక్టర్ గ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి బాధ్యతలను అప్పగించినదుకు సహకార సంగం అధ్యక్షులు పుటం పూరషోత్తం రావు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సహకరించిన శ్రేయోభిలాషీ సేవా సంస్థ అధ్యక్షులు విష్ణుజగతి, దేవాదాయ శాఖ కమిషనర్ శీరంశెట్టి అన్నపూర్ణ, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత తో పాటు అందరికి పేరు ధన్యవాదములు తెలిపారు.

## డా.విద్యాధర్ చారిని వరించిన కామధేను జాతీయ పురస్కారం

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 8(ప్రజాజ్యోతి)**



సూక్ష్మ కళాఖండాల రూపకల్పనలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతూ పలు జాతీయ అంతర్జాతీయ రికార్డులతో పాటు ప్రముఖ సంస్థల నుండి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు పొందిన సంతోషిమాత కాలనీకి చెందిన ప్రముఖ సూక్ష్మ కళాఖండాల నిపుణులు డాక్టర్ ముంజంపల్లి విద్యాధరాచారి ఖాతాలోకి మరో జాతీయ పురస్కారం వచ్చి చేరింది. వినూత్న రీతిలో సూక్ష్మ కళాఖండాలను రూపొందిస్తూ అత్యద్భుత ప్రతిభను చాటుతున్న డాక్టర్ ముంజంపల్లి విద్యాధరచారి ప్రతిభను గుర్తించిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ బేగంపేట్ ద ప్లాజా సమాగమం లో ఆదివారం ఏర్పాటు చేసిన కామధేను అవార్డ్స్ 2024 పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ సీఈవో సత్యవోలు రాంబాబు చేతుల మీదుగా మైక్రో ఆర్ట్ కేటగిరిలో డాక్టర్ ముంజంపల్లి విద్యాధరాచారి కామధేను జాతీయ అవార్డ్స్ 2024 అందుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సూక్ష్మ దర్శినితో చూస్తే తప్ప కంటికి కనిపించని సూక్ష్మ కళాఖండాలను రూపొందించడంలో విద్యాధరచారి చూపిన ప్రతిభ అద్భుతమన్నారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు రికార్డులు నెలకొల్పడం ఆయన ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఒక గొప్ప సూక్ష్మ కళాకారుడిని తమ సంస్థ ఆధ్వర్యంలో కామధేను జాతీయ పురస్కారంతో గౌరవించుకోవడం గర్వంగా ఉందన్నారు. అనంతరం కామదేను జాతీయ పురస్కారం గ్రహీత డాక్టర్ ముంజంపల్లి విద్యాధరచారి మాట్లాడుతూ తనకు దక్కిన ఈ పురస్కారంతో ప్రతిభకు ప్రోత్సాహం దక్కినట్లుగా తాను భావిస్తున్నానన్నారు. కళాకారుడిని ప్రోత్సహిస్తే రెట్టింపు ఉత్సాహంతో మరిన్ని అద్భుతాలను సృష్టించేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా బంధుమిత్రులు శ్రేయోభిలాషులు డాక్టర్ ముంజంపల్లి విద్యాధరాచారికి అభినందనలు తెలియజేశారు.

## పలు విద్యాసంస్థలను సింగూరు ప్రాజెక్ట్ సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ

### -మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు

**సంగారెడ్డి జిల్లా. ప్రజా జ్యోతి డిసెంబర్ 08**



సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచన ఆందోల్ నియోజకవర్గంలోని పలు విద్యా సంస్థల్లో స్థానిక ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదివారం పర్యటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన మంత్రి, అక్కడి సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆందోల్‌లోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పర్యటించిన మంత్రి, ఆ తర్వాత పుల్కల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఆయా విద్యా సంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. కిచెన్‌లో ఉన్న ఆహార సామాగ్రిని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులకు సూచించారు. భోజనం విషయంలో ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చలికాలం నేపథ్యంలో స్టూడెంట్స్‌కు సరిపడా దుప్పట్లు అందజేయాలని, హాస్టల్ కిటికీలు పగిలిపోయినవి ఉంటే వెంటనే రిపేర్ చేయించాలని ఆదేశించారు. ఇంకేదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.విమెన్ హబ్‌గా ఆందోల్ అందోల్‌ను విమెన్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి అమ్మాయిలు వచ్చి, ఆందోల్‌లోని విద్యా సంస్థల్లో చదువుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. వారికి ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై, అధికారులు, టీచర్లపై ఉందన్నారు. అన్ని విద్యా సంస్థల చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మిస్తున్నామని, నీటి, కరెంట్ సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇంటర్నల్ రోడ్లు, గ్రౌండ్, లైబ్రరీ వంటి అన్ని సదుపాయాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. పర్యాటక ప్రాంతంగా సింగూరు సింగూరు ప్రాజెక్ట్‌ను ఆదివారం మంత్రి సందర్శించారు. సింగూర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తద్వారా ఈ ప్రాంత వాసులకు ఆహ్లాదంతో పాటు, పర్యాటకులతో ఉపాధి కూడా దొరుకుతుందన్నారు. మంత్రి వెంబడి పలువురు అధికారులు, నాయకులు ఉన్నారు.

# గ్యారంటీల గారడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**కల్వకుర్తిలో బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి పార్టీ**


**జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



**కల్వకుర్తి, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఏడాది గడిచిందని, ఆరు గ్యారంటీ లు 66 మొసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ గారడీ చేస్తుందని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ధ్వజమైతారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఆరు గ్యారంటీలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన హామీలను నెరవేర్చకుండా గారడీ చేస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి ఆడుతున్న ఆటే ప్రజా పరిపాలన దినోత్సవాలు అని దుయ్యబట్టారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టి అణగారిన వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. గత సంవత్సరం క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని రైతులను మభ్య పెట్టి రైతుల ఓట్లు దండుకుని రైతులను నట్టేట ముచ్చాడం దారుణం అన్నారు. సంవత్సరం గడిచిన 40 శాతం మంది రైతులకు ఇంకా రుణ మాఫీ కాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతాడో ఆయనకే తెలువాలని అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే కళ్యాణ లక్ష్మి కింద ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం,లక్ష రూపాయల నగదు అందజేస్తామని హామి ఇచ్చి ఆడబిడ్డలను అవమానించాడు తగ్గదన్నారు. ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు నగదు అందజేస్తాం,నిరుద్యోగులకు 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను ప్రభుత్వం నిండా ముంచిదని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీళ్ళు అందిస్తానని దొంగ హామీలు ఇచ్చి గెలిచిన కసిరెడ్డి నారాయణ రెడ్డి తట్ట మట్టి తియ్యలేదన్నారు. నలుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు,ముఖ్యమంత్రి అభ్యర్థితో ప్రచారం చేయించి కోట్ల రూపాయలు ఖర్చు చేసి నా పై ఎన్నికల్లో గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాల,చిన్న,సన్న కారు రైతుల పొలాలు కబ్జాలు చేస్తూ దేవాలయానికి సంబంధించిన భూములు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్ల రూపాయలు సంపాదించాడు సమంజసం కాదన్నారు. నైతికంగా ప్రజలు మిమ్మల్ని గెలిపించారు, అక్రమంగా సంపాదించిన సంపాదనతో మీరు గెలువాడం ఓ గెలుప అని నిలదీశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి, బండెల రాంచందర్ రెడ్డి, ఎన్ ఎం శేఖర్ రెడ్డి, దుర్గ ప్రసాద్, రాఘవేంద్రర్ గౌడ్, బోడ నర్సింహ్మా,బాబిదేవ్, శేఖర్ రెడ్డి,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో విమానయాన భద్రతను కల్పించేందుకు క్వాలిటీ కంట్రోల్ యూనిట్‌ను ప్రారంభించిన సీఐఎస్ఎఫ్

అంతర్గత నాణ్యతా నియంత్రణ విభాగం (ఐక్యూసీయూ) ఏర్పాటు చేసి, దేశంలోని 68 విమానాశ్రయాల్లో విమానయాన భద్రతా దళం (ఏఎస్‌జీ) అందించే భద్రతను మెరుగుపరిచేందుకు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం కీలకమైన ముందడుగు వేసింది. ప్రపంచ స్థాయి భద్రతా విధానాలు, సాంకేతికతలను రూపొందించడంలో ఇందులో ఐక్యూసీయూ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సంస్థ పౌర విమానయాన భద్రతా సంస్థ (బీసీఏఎస్) జారీ చేసిన జాతీయ పౌర విమానయాన భద్రత నాణ్యతా నియంత్రణ కార్యక్రమం -2024 (ఎన్‌సీఏఎస్‌క్యూసీపీ), ఎయిర్ క్రాఫ్ట్ (భద్రత) నియమాలు - 2023కి అనుగుణంగా పనిచేస్తుంది.కేంద్ర హెూం మంత్రి శ్రీ అమిత్ షా జులై 22, 2023న ప్రారంభించిన విమానయాన భద్రతా నియంత్రణా కేంద్రం (ఏఎస్‌సీసీ)లో ఐక్యూసీయూ అంతర్భాగంగా ఉంటుంది. ప్రమాద నిర్వహణ కేంద్రం (ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సెంటర్), విమానయాన పరిశోధన, సమాచార కేంద్రం, కేంద్రీకృత సమాచార నియంత్రణ కేంద్రం లాంటి అధునాతన విభాగాలతో భారత విమానాశ్రయాల్లో భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి, భద్రతా వ్యవస్థను మెరుగుపరచడానికి ఐక్యూసీయూతో ఏఎస్‌సీసీ కలసి పని చేస్తుంది. ఈ వ్యవస్థ ప్రాంతీయ అనుసంధాన పథకం (ఉడాన్) ద్వారా విమానాశ్రయాలకు భద్రత అందిస్తుంది.ధ్రువీకరణ పొందిన విమానయాన భద్రత (ఏవీఎస్‌ఈసీ) బోధకులు, జాతీయ ఆడిటర్లు, అనుభవజ్ఞులైన సిబ్బందితో కూడిన బృందానికి ఐక్యూసీయూకి సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారి నాయకత్వం వహిస్తారు. వారు పాల్గొనే కార్యకలాపాలు:లి విధానాల ప్రామాణీకరణ: ప్రామాణిక శిక్షణ, మూల్యాంకన పద్ధతుల ద్వారా అన్ని విమానాశ్రయాల్లో పాటించే భద్రతా విధానాల్లో ఏకరూపతను నిర్ధారించడం.లి సాంకేతిక అభివృద్ధి: క్షేత్ర స్థాయి ప్రయత్నాలు, అంతర్జాతీయ స్థాయిలో పాటిస్తున్న ఉత్తమ విధానాల ఆధారంగా కొత్త




సాంకేతికతల వినియోగాన్ని సూచించడం.లి అంతర్గత తనిఖీలు: భద్రతా కార్యకలాపాలను అంచనా వేయడానికి, దిద్దుబాటు చర్యలను అమలు చేయడానికి ఐసీఏవో/బీసీఏఎస్ మార్గదర్శకాల ఆధారంగా అంతర్గత తనిఖీలు, ఆడిట్‌లను నిర్వహించడం.లి నాణ్యతా ప్రమాణాల పర్యవేక్షణ: పర్యవేక్షణ, సమీక్షించడం ద్వారా నిర్దేశించిన ప్రమాణాలను చేరుకోవడానికి, వాటిని సక్రమంగా అమలు చేసేందుకు, సాంకేతిక ప్రభావాన్ని, నిర్వహణా సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు భద్రతా విధివిధానాలను ఆధునికీకరించడం లి అభిప్రాయ విశ్లేషణ: అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏవో), బీసీఏఎస్, ఎన్‌సీఏఎస్‌క్యూసీపీ ప్రమాణాలకు అనుగుణంగా లోపాలను గుర్తించి, పనితీరును మెరుగుపరిచేందుకు ఏఎస్‌జీల నుంచి అభిప్రాయాలను సేకరించి, విశ్లేషించడం.భద్రతా కార్యకలాపాల ప్రభావాన్ని పెంపొందించడానికి, ప్రమాదాలను తగ్గించడానికి, పటిష్టమైన, స్థిరంగా ఉండే విమానయాన భద్రతా వ్యవస్థను నిర్వహించడానికి సీఐఎస్ఎఫ్ కట్టుబడి ఉంది.(దీపక్ వర్మ) డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (ఐఎన్‌టీ), కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం

## నడ్డా సభ అట్టర్ ప్లాప్ మధు యాష్కీ

**2వేల మంది జనం కూడా లేక వెలవెల పోయింది**

**కేంద్రం నుంచి తెలంగాణకు తెచ్చిందేమిటో కేంద్రమంత్రి, బిజెపి ఎంపీలు చెప్పాలి**

**అక్కసు తోనే విమర్శలు**

**టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఫైర్..**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బిజెపి పార్టీకి రాష్ట్రంలో ఆదరణలేదని, నడ్డా సభకు 2వేల మంది జనం కూడా లేక వెలవెల పోయిందని.. వారి సభ అట్టర్ ప్లాప్ అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఎద్దేవా చేశారు. నిన్న జరిగిన బిజెపి సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు చేసిన విమర్శలపై మధుయాష్కి గౌడ్ ఆదివారం ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి రామ్ రెడ్డి జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పార్టీ నేతలు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, ఎస్వీ కృష్ణ ప్రసాద్, గజ్జి భాస్కర్ యాదవ్, కార్పొరేటర్ సుజాత నాయక్ తదితరులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఏళ్ల బిజెపి పాలనలో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇచ్చింది ఏమిటో చెప్పలేని దుస్థితిలో బిజెపి నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను ప్రజలు గెలిపిస్తే తెలంగాణకు తెచ్చింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. రూపాయి నిధులు తీసుకురాలేని చేతకాని దద్దమ్మలు మీరు కాదా ప్రశ్నించారు పర్యాటక మంత్రిగా బొగ్గు గనుల శాఖ మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన నిధులు ఎన్ని చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఏనాడైనా రైతులను మాఫీ చేశారా ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఎప్పుడైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. అధికారంలో రాకముందుకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు. అని చెప్పిన మోడీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడు ప్రశ్నించారు. బిజెపి అంటేనే భారతీయ జూమ్లా పార్టీ అని విమర్శించారు. మద్దతు ధర కల్పించాలని రైతులు ఆందోళన చేస్తుంటే అణిచివేతే తప్ప ఏనాడైనా మోదీ వారి వద్దకు వెళ్లి సమస్య విన్నాడా 3 వేల చదరపు కిలోమీటర్ల చదరపు విస్తీర్ణంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించారంటే మోడీ ప్రభుత్వం వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. మూసి పునరుజ్జీవంతో కాలుష్య రహితం నగరంగా హైదరాబాదును అభివృద్ధి చేస్తామంటే బిజెపి, బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటతో అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీతో ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతుంటే.. ప్రతిపక్ష పార్టీ నాయకులకు కళ్ళ మంటగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ కృషితో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు హైదరాబాదుకు వస్తున్నాయని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో 7 లక్షల కోట్లతో అప్పుల కుప్పగా తెలంగాణను మార్చినప్పటికీ.. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రైతులకు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే సబ్సిడీ సిలిండర్ల అందజేత, ఉచిత కరెంట్ అందిస్తున్నది బిజెపి బీఆర్ఎస్ నేతలకు కల్పిస్తలేదా అని ప్రశ్నించారు.మల్లెడ్డి రామ్ రెడ్డి ముద్దగొని రామ్మోహన్ గౌడ్ , దరిపల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి , కుట్ల నర్సింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నెలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ, పన్నాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయక్, గౌని నరసింహ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, కోటగిరి శ్రీనివాస్, బద్రినాథ్, సంరెడ్డి భుజంగారెడ్డి, భీమిలి రామకృష్ణారెడ్డి , గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.